క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

24-10-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక:215

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

లోకేష్ ఫార్ములాతో కేటీఆర్!

మాస్ లుక్‌తో గ్రామీణ ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం

క్లాస్ ఇమేజ్ ను చెరిపివేసేందుకు ఆరాటం



2లో


కమ్మ వర్సెస్ కాపు!

విజయవాడలో వైసీపీ సరికొత్త అస్త్రం

ఇండిపెండెంట్ గా బరిలో దిగిన ఏబి వెంకటేశ్వరరావుకు ప్రచారం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గందరగోళం





బియ్యం ధర ఆకాశమంత!

ధాన్యం పండించే రాష్ట్రంలోనే ప్రియం

ఒకేసారి 65% పెరిగిన రేట్లు

సామాన్య, మధ్యతరగతి వారి జీవనంపై ప్రభావం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణలో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సామాన్యుల పాలిట ఇది భారంగా మారుతోంది. దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండించే రాష్ట్రాల్లో తెలంగాణ ముందుంటుంది. అటువంటి రాష్ట్రంలో ఇప్పుడు బియ్యం ధరలు చూస్తుంటే మండిపోతున్నాయి ముఖ్యంగా అందరూ ఇష్టపడే సోనామసూరి బియ్యం ధరలు గత ఏడాదితో పోల్చుకుంటే.. 65 శాతానికి పైగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్ తలకిందులవుతోంది.

మిగతా 3,లో



2 కార్పొరేషన్లు.. 2 మున్సిపాలిటీల్లో..!

నామినేషన్ల గడువు పెంపు

నవంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్

రాష్ట్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:

ఏపీ మున్సిపల్ ఎన్నికల్లో కీలక పరిణామం. రాష్ట్రంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో నామినేషన్ల స్వీకరణ పై వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. వివాదాలు

మిగతా 3లో



జోగి రమేష్ కోడలి కారు ప్రమాదం!

మాజీ మంత్రి హస్తం

బాధితురాలు తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో : మాజీమంత్రి

హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్..

'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి ప్రణాళిక

హైదరాబాద్‌లో 'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి సన్నాహాలు

తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గించడమే ప్రధాన లక్ష్యం

కోకాపేటలో గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు పరిశీలన

నిర్మాణాలు, పరిశ్రమలకు శుద్ధి చేసిన నీటిని అందించే యోచన

నీటి నాణ్యత, సరఫరాపై కఠిన నిబంధనలకు అధికారులకు ఆదేశాలు



2లో

పులివెందులలో నామినేషన్ల వేళ హై టెన్షన్..

అవినాశ్ రెడ్డి ఇంటికి పోలీసుల నోటీసులు

పులివెందులలో ఉద్రిక్తతల మధ్య నామినేషన్ల పర్వం

పట్టణంలో ర్యాలీలు, సభలపై నిషేధం ఉందన్న పోలీసులు

నలుగురు లేదా ఐదుగురికి మించి గుమికూడకూడదని హెచ్చరిక



2లో

అరబిందో ఫార్మాలో అగ్నిప్రమాదం..

పరుగులు తీసిన కార్మికులు

అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలో ఘటన

అరబిందో ఫార్మా యూనిట్-15లో చెలరేగిన మంటలు

షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా

పరిస్థితిపై హోంమంత్రి అనిత ఆరా, సహాయక చర్యలపై ఆదేశాలు

వైసీపీని కలవర పెడుతున్న ఎంఐఎం!

స్థానిక సంస్థల బరిలో ఓవైసీ పార్టీ

రాయలసీమలో ముస్లిం ప్రభావిత ప్రాంతాల్లో ప్రభావం

మైనారిటీ ఓట్లు చీలుతాయని జగన్ భయం



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల జోరు కనిపిస్తోంది. ముందుగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయి. అయితే నామినేషన్ల దాఖలు లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడం.. అధికార కూటమి అప్రజాస్వామికంగా వ్యవహరించిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో..

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం పెంచాలి: సీఎం రేవంత్‌రెడ్డి

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానం, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకుంటామని వెల్లడి

హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించినట్లు ప్రకటన



నేరాల నియంత్రణకు హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాల ఏర్పాటుసైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని సీఎం వెల్లడి దక్షిణాది రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు పరస్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని

2లో



దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి

దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య

రేవంత్ రెడ్డి పాలన తాత్కాలికమేనని, త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా

కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం

కరెంట్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన గుణపాఠం చెబుతుందన్న కేటీఆర్



లోకేష్ ఫార్ములాతో కేటీఆర్!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: రాజకీయాల్లో రాణించాలి అంటే చాలా అంశాలు పనిచేస్తాయి. మంచి వాగ్దాటి, ప్రసంగాలతో పాటు నాయకుడి వేషధారణ కూడా ముఖ్యం. చంద్రబాబు డ్రెస్ సెన్స్ ఒకేలా ఉంటుంది. కెసిఆర్ డ్రెస్సె సెన్స్ మరోలా ఉంటుంది. ఎవరి స్టైల్ వారిదే. అయితే దక్షిణాది రాజకీయాలతో ప్రజలతో మమేకం కావాలంటే మాత్రం మాస్ టచ్ ఉండాలి. విదేశీ చదువులు, కార్పొరేట్ నేపథ్యంలో క్లీన్ సేవ్ తో సాఫ్టగా కనిపించే నాయకులను ప్రజలు గుర్తించడం చాలా అరుదు. వారిపై పప్పు అన్న ముద్ర కూడా వేస్తారు. ఈ విషయంలో ఏపీ మంత్రి నారా లోకేష్ చక్కటి ఉదాహరణ. అయితే తనను తాను మార్చుకొని సరికొత్త మాస్ నాయకుడిగా లోకేష్ ఎదిగిన తీరు మాత్రం అభినందనీయం.

ప్రజలు గుర్తించడం కష్టం..

నాయకుడు కరుడుగట్టిన క్లాస్ ఇమేజ్ తో ఉన్నప్పుడు.. బడుగు బలహీన వర్గాలు, గ్రామీణ ప్రజలు



తమలో ఒకడిగా భావించడం చాలా కష్టం. ఈ విషయం నారా లోకేష్ కు చాలా ఆలస్యంగా తెలిసింది. తొలినాళ్లలో ఆయన క్లీన్ సేవ్ లుక్ పై ప్రత్యర్థులు దారుణమైన ట్రోలింగ్ సాగించారు. రాజకీయంగా దెబ్బతీసే ప్రయత్నం చేశారు. కానీ లోకేష్ పాదయాత్ర నాటి నుంచి తన ఆహార్యాన్ని సమూలంగా మార్చేశారు. క్లీన్ షేవ్ ను పక్కన పెట్టి గుబురు గడ్డం, మీసాలతో పూర్తిస్థాయి మాస్ అవతారంలోకి వచ్చారు. అంతటితో ఆగకుండా గడ్డంలోని నెరిసిన తెల్ల వెంట్రుకలకు రంగు వేయకుండా నేచురల్ లుక్ ప్రదర్శించారు. దీంతో పాటు బాడీ లాంగ్వేజ్, ప్రసంగ శైలిలోనూ దూకుడు ప్రదర్శించడంతో ఆయన పాత ఇమేజ్ తుడిచిపెట్టుకుపోయింది.

ఒక్కసారిగా మారిన గెటప్..

అయితే ఇప్పుడు లోకేష్ ను అనుసరిస్తున్నట్టు ఉన్నారు కేటీఆర్. ఒక్కసారిగా తన గెటప్ ను మార్చి సరికొత్త రూపంలో దర్శనమిస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా కేటీఆర్ సూట్లు, టీ షర్టులు లేదా స్టైలిష్ కుర్తాలతో, మీసాలు లేని పూర్తి క్లిన్ సేవ్ కార్పొరేట్ లుక్ తో మాత్రమే కనిపించేవారు. అందుకే ఆయన పట్టణ/నగర నాయకుడిగా ముద్ర పడిపోయారు. అయితే ఇప్పుడు అధికారం కోల్పోయాక గ్రామీణ బాట పట్టాలని భావిస్తున్న కేటీఆర్.. మాస్ ఇమేజ్ కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. ఆ మాస్ ఇమేజ్ తోనే లోకేష్ మాదిరిగా పార్టీని అధికారంలోకి తీసుకురావాలని చూస్తున్నారు.. ఇందులో ఎంత సక్సెస్ అవుతారో చూడాలి.

వైసీపీని కలవర పెడుతున్న ఎంఐఎం!

కీలక సూచనలు చేసింది అత్యున్నత న్యాయస్థానం. ఈనెల 25 వరకు మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించవద్దు అని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. అయితే ఈ పరిణామాలను పక్కన పెడితే మున్సిపల్ ఎన్నికల్లో అధికార కూటమి హవా కనిపిస్తోంది. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లోనే ఏకగ్రీవాలు ఎక్కువగా జరిగాయి. ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కలిగించే విషయమే. అయితే వైసిపి పోటీలో ఉన్నచోట.. ఎంఐఎం బరిలో దిగడం ఆ పార్టీకి ఇబ్బందికరంగా మారింది.

ముస్లింలు అధికం..

రాయలసీమ వ్యాప్తంగా ముస్లిం జనాభా అధికం. అటువంటి చోట పోటీ చేస్తోంది ఎంఐఎం. మొత్తం 21 స్థానాల్లో ఆ పార్టీ పోటీలో ఉంది. కడప మేయర్ అభ్యర్థిగా ఎంఐఎం తరపున నేత బరిలో ఉన్నారు. మరోవైపు హిందూపురం మున్సిపల్ చైర్మన్ పదవికి కూడా ఎంఐఎం పోటీపడుతోంది. ఈ రెండు చోట్ల మాత్రమే కాదు మరో 19 స్థానాల్లో పోటీకి సిద్ధపడుతోంది ఎంఐఎం. కచ్చితంగా ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కలిగించే విషయమే. ఎందుకంటే ఎంఐఎం ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చుతుందనే అభిప్రాయం ఉంది. టిడిపికి వ్యతిరేక ముద్ర కూడా ఉంది ఆ పార్టీకి.

నష్టం తప్పదా?

సాధారణంగా ముస్లిం మైనారిటీ ఓటు బ్యాంక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధికం. రాయలసీమలో ముస్లింలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగానే నిలుస్తూ వచ్చారు. అయితే అదే ముస్లిం పార్టీగా ముద్రపడిన ఎంఐఎం ఇప్పుడు బరిలో దిగుతుండడం వైసిపికి నష్టం అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా కడప మేయర్ పదవిపై ఎంఐఎం గురి పెట్టింది అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కచ్చితంగా ఇది టిడిపి కూటమికి లాభం చేకూర్చే విషయమని విశ్లేషకులు తేల్చి చెబుతున్నారు. వాస్తవానికి ఎంఐఎం ను రాయలసీమలో విస్తరించాలి అనేది ఓవైసీ సోదరుల లక్ష్యం. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ఏపీలో పోటీ చేస్తుందని ప్రచారం నడిచింది. కానీ అది జరగలేదు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ ద్వారా తమ బలాన్ని పెంచుకోవాలని చూస్తోంది ఆ పార్టీ. మరి ఇందులో ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

కమ్మ వర్సెస్ కాపు!

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రసవత్తర పోరు నడుస్తోంది. ఇక్కడ జనసేన మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ బరిలో దిగారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్ ను అభ్యర్థిగా రంగంలోకి దించింది. ఇంకోవైపు మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఇండిపెండెంట్గా బరిలో దిగుతున్నారు. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఆయనకు మద్దతు తెలిపాయి. అయితే ఇప్పుడు విజయవాడలో కుల సమీకరణ తెరపైకి వచ్చింది. కాపు వర్సెస్ కమ్మ అన్నట్టుగా ఒక ప్రచారం నడుస్తోంది. అయితే దీని వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా హస్తం ఉంది అనేది బహిరంగ రహస్యం. తమ పార్టీ అభ్యర్థి రంగంలో ఉండగా.. ఏబీ వెంకటేశ్వరరావును వైసిపి సోషల్ మీడియా భుజానికి ఎత్తుకుంది. ఆయనకు మద్దతుగా ప్రచారం చేస్తోంది. జనసేన మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ కాపు సామాజిక వర్గానికి చెందినవారు. అందుకే కూటమికి ప్రధాన మద్దతు దారుగా ఉన్న కమ్మ సామాజిక వర్గం ఓట్లను చీల్చేందుకు ఈ కొత్త ఎత్తుగడ అని అర్థం అవుతోంది.

గత ఎన్నికల్లో ఏకీకృతం..

రాజకీయాల్లో పాత సమీకరణలను ఒకసారి గమనిస్తే.. రాష్ట్రంలో కమ్మ వర్సెస్ కాపు అన్నట్టు ఉంటుంది పరిస్థితి. కానీ గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కూటమిలో ప్రధాన పాత్ర పోషించడంతో ఆ రెండు సామాజిక వర్గాలు ఒకే తాటి పైకి వచ్చాయి. అద్భుత విజయం సొంతమైంది. ఇప్పుడు కూడా ఆ రెండు సామాజిక వర్గాలు కూటమికి మద్దతుదారులుగా ఉన్నాయి. ఇప్పుడు విజయవాడ కార్పొరేషన్ ఎన్నిక పుణ్యమా అని ఆ రెండు సామాజిక వర్గాల మధ్య చీలిక రావాలి అనేది వైసిపి ప్రయత్నం. అయితే ఈ వికృత రాజకీయం నడుపుతున్న క్రమంలో వైసిపి నాయకత్వం ఒక కీలకమైన ప్రాథమిక వాస్తవాన్ని విస్మరిస్తోంది. తమ పార్టీ అధికారికంగా ఒక అభ్యర్థిని నిలిపింది అని గుర్తించలేకపోతోంది.

కూటమిని దెబ్బతీయాలని..

సొంత పార్టీ అభ్యర్థి గెలుపు కోసం వ్యూహాలు రచించాలి. క్షేత్రస్థాయిలో పార్టీ ఓటర్లను ఏకం చెయ్యాలి. కానీ ఇక్కడ వైసిపి ప్రత్యర్థి కూటమిని దెబ్బతీయాలన్న ఏకైక అజెండాతో.. ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్న ఏబీ వెంకటేశ్వరరావును భుజానికి ఎత్తుకోవడం.. రాజకీయ దివాలా కోరుతనానికి నిదర్శనం అని చెప్పవచ్చు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఆయన పై తప్పుడు కేసులు బనాయించి.. నిరంతరం వేధించిన వైసీపీ నేతలే.. నేడు రాజకీయ ప్రయోజనాల కోసం ఆయనకు అనుకూలంగా వ్యవహరిస్తుండడం మాత్రం గమనార్హం.

చివరకు నష్టమే...

అయితే ఈ మొత్తం ఎపిసోడ్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి చతికిలపడడం ఖాయం. కూటమి వర్గాల్లో కమ్మ, కాపు, బిసి, ఎస్సీ, ఎస్ టి ఓటర్లంతా పూర్తి సమన్వయంతో కూటమి అభ్యర్థి వంగవీటి వెంటే ఏకతాటిపైకి నిలబడుతున్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూడిన కూటమి ఓటు బ్యాంక్ అత్యంత పటిష్టంగా కూడా ఉంది. ఎంతటి కుల రాజకీయాలు రేపిన కూటమి ఓట్లలో.. చీలిక తెచ్చే అవకాశం లేదు. వైసిపి చేస్తున్న పరోక్ష ప్రచారం వల్ల ఆ పార్టీకి చెందిన సంప్రదాయ ఓటర్లు, క్యాడర్ తీవ్ర గందరగోళానికి గురవుతున్నాయి. సొంత పార్టీ నాయకత్వమే పరోక్షంగా ఏబీ వెంకటేశ్వరరావుకు ప్రాధాన్యం ఇస్తుండడంతో ఇప్పుడు క్యాడర్లో ఒకరకమైన నిర్లిప్తత కనిపిస్తోంది.

హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో పెరుగుతున్న నీటి అవసరాలు, తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శుద్ధి చేసిన మురుగునీటిని (ట్రీటెడ్ వాటర్) నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాలు, రోడ్ల శుభ్రత వంటి పనులకు అందించేందుకు 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అత్యంత విలువైన తాగునీటిని ఇతర అవసరాలకు వాడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఈ ప్రణాళిక అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను సందర్శించి, శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎలా పరీక్షిస్తున్నారు, ఏయే ప్రమాణాలు పాటిస్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలంటే నాణ్యత విషయంలో రాజీ పడరాదని, నిరంతర పర్యవేక్షణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. జలమండలి అధికారులతో పాటు 'తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి' (టీజీఎస్పీసీబీ) అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నీటి పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. నీటి నాణ్యత పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఎండీ అశోక్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనివల్ల జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నీటి నాణ్యతను నేరుగా పర్యవేక్షించేందుకు వీలవుతుందని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ విధానం వల్ల పర్యవేక్షణలో పారదర్శకత పెరగడమే కాకుండా సరఫరా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని వివరించారు. గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే ప్రక్రియపైనా అశోక్‌రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటిని నింపేందుకు పరిమితులు విధించాలని ఆదేశించారు. ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారనే వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, పరిమితికి మించి నీరు నింపకుండా ఆటోమేటిక్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్యాంకర్లు నిండిన తర్వాత అదనంగా మిగిలే నీరు వృథా కాకుండా, దాన్ని తిరిగి సమీపంలోని చెరువుకు మళ్లించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. ఈ గ్రీన్ వాటర్ అనేది తాగునీటికి ప్రత్యామ్నాయం కాదని, కేవలం తాగడానికి అవసరం లేని పనులకు మాత్రమే వినియోగించాలని జలమండలి అధికారులు స్పష్టం చేస్తున్నారు.

పులివెందులలో నామినేషన్ల వేళ హై టెన్షన్..

(మొదటి పేజీ తరువాయి)

కడప జిల్లా పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగుతోంది. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ఇందులో భాగంగా వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి నివాసానికి పోలీసులు అధికారికంగా నోటీసులు జారీ చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పులివెందుల పట్టణంలో బీఎన్ఎస్ సెక్షన్ 163, పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 కింద కఠిన ఆంక్షలు అమల్లో ఉన్నాయని పులివెందుల అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పేరుతో జారీ చేసిన నోటీసులో స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలాంటి ర్యాలీలు, బహిరంగ సభలు, ధర్నాలకు అనుమతి లేదని తెలిపారు. నలుగురు లేదా ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడితే నిబంధనల ఉల్లంఘనగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే, పోలీసుల చర్యలపై ఎంపీ అవినాశ్ రెడ్డితో పాటు వైసీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకునేందుకే అధికార పక్షం ఒత్తిడితో పోలీసులు ఈ ఆంక్షలు విధిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాన్ని అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టణంలో భారీగా పోలీసులను మోహరించారు.

అరబిందో ఫార్మాలో అగ్నిప్రమాదం..



(మొదటి పేజీ తరువాయి)

పరవాడ ఫార్మాసిటీలోని అరబిందో ఫార్మా కంపెనీలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. తెల్లవారుజామున సుమారు 5:30 గంటల సమయంలో యూనిట్-15 ప్రొడక్షన్ బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విధుల్లో ఉన్న కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాద తీవ్రతను గమనించిన సిబ్బంది ప్రాణరక్షణ కోసం వెంటనే పరుగులు తీశారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపులోకి తీసుకురావడానికి శ్రమించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు, యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేదా రసాయన చర్య కారణంగానే ఈ అగ్నిప్రమాదం సంభవించి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్లో మాట్లాడి ప్రమాద వివరాలను, తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆమె ఆదేశించారు.

దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. తీవ్రమైన విద్యుత్ కోతల వల్ల రైతులు అల్లాడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంపై నిపుణులు పది నెలల ముందే హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హడావిడి మరికొద్దిరోజులు మాత్రమే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. జాతీయ రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలే దేశంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆశించిన ఫలితం ఉండదని, అటు ప్రధాని మోదీ పాలనలోనూ దేశానికి చేకూరిన ప్రయోజనం ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ నుంచి గెలిచిన ఎంపీలెవరూ పార్లమెంటులో గళం విప్పడం లేదని ఆయన దుయ్యబట్టారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే నేడు యువత రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి, కేవలం ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు.

డంపింగ్ యార్డ్ తరలించకుంటే ఆమరణ దీక్ష.. మల్లారెడ్డి హెచ్చరిక

జవహర్ నగర్: మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కారణంగా తలెత్తుతున్న కాలుష్య సమస్యను పరిష్కరించేందుకు ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి వెల్లడించారు. ఈ ప్రాంతంలో వెలువడుతున్న మీథేన్ వాయువులపై అమెరికన్ యూనివర్సిటీ చేపట్టిన సర్వేలో వెల్లడైన అంశాలు తనను కలవరపరిచాయని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్‌ను తరలించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జవహర్ నగర్ తన నియోజకవర్గంలో అంతర్భాగమని, ఈ ప్రాంతం తనకు గుండెకాయతో సమానమని మల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధికంగా మీథేన్ వాయువులు విడుదలయ్యే ప్రాంతాల్లో జవహర్ నగర్ నాలుగో స్థానంలో ఉన్నట్లు సర్వేలో వెల్లడైందని చెప్పారు. ఇక్కడి పర్యావరణ పరిస్థితులు, స్థానికుల ఆరోగ్యంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జవహర్ నగర్ పరిసరాల్లో ప్రతిరోజూ కనీసం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందుతున్నారని మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆ మరణాలకు సంబంధించి స్పష్టమైన కారణాలు తెలియడం లేదని అన్నారు. ఈ పరిస్థితులపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కాలుష్య సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ వ్యవహారంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ చొరవ తీసుకోవాలని మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన చర్యలు చేపట్టేలా ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ కోసం 2006లో రాంకీ సంస్థతో ఒప్పందం కుదిరిందని మల్లారెడ్డి తెలిపారు. అయితే సంస్థ నిర్లక్ష్యం కారణంగానే జవహర్ నగర్ ప్రాంతం కాలుష్య సమస్యను ఎదుర్కొంటోందని ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించడంలో జాప్యం కొనసాగితే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని స్పష్టం చేశారు.

బియ్యం ధర ఆకాశమంత!



(మొదటి పేజీ తరువాయి)

వంట గదిలో నిత్యం ఉపయోగించే ప్రధాన ఆహార ధాన్యం ధరలు అకస్మాత్తుగా పెరిగిపోవడం వినియోగదారులకు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

కేంద్ర గణాంకాల ప్రకారం..

ఇటీవల కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ గణాంకాలు విడుదల చేసింది. తెలంగాణలో సోనారకం బియ్యం హోల్సేల్ ధరలు గత ఏడాది కాలంలో అనూహ్యంగా పెరిగాయి. 2025 అక్టోబర్లో క్వింటా సోనామసూరి బియ్యం ధర రూ. 2,068 ఉండగా.. తాజా అంచనాల ప్రకారం ఏకంగా రూ. 3,419 కు చేరుకుంది. అంటే ఏడాది కాలంలోనే ధర దాదాపు 65.4% పెరిగింది. మరోవైపు రాష్ట్రంలో బియ్యం ద్రవ్యోల్బణం రేటు కూడా ఈ ఏడాది ఏప్రిల్ లో నాలుగు శాతం ఉండగా.. సెప్టెంబర్ నాటికి ఏకంగా 13 శాతానికి ఎగబాకింది. దీంతో నిత్యవసరాలకు కొనుగోలు సామాన్యులకు భారంగా మారుతుంది. గత ఏడాది మధ్యలో కొంత స్థిరంగా ఉన్నాయి బియ్యం ధరలు. కానీ క్రమేపీ పెరుగుతూ వచ్చాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఇది పెను భారమే.

కుటుంబ జీవనం కష్టం..

కుటుంబ జీవనం కష్టంగా మారుతుంది.. సగటు ఒక కుటుంబం పై అదనపు భారం పడుతుంది. ఆరుగురు సభ్యులు ఉన్న కుటుంబానికి నెలవారీగా కనీసం 25 కిలోల బియ్యం అవసరం. ఇప్పుడు ధరలు విపరీతంగా పెరగడంతో నెలవారి ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. దక్షిణాదిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో బియ్యం వినియోగం ఎక్కువ. ఈ డిమాండ్ ను ఆసరాగా చేసుకుని కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలోనే బియ్యం ధరలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. అయితే తెలంగాణకు సంబంధించి మార్కెట్లలో దోపిడీ వ్యాపార పద్ధతులు, సరైన మార్కెట్ మౌలిక వసతులు లేకపోవడం.. ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని హార్టిక విశ్లేషకులు తేల్చి చెబుతున్నారు. ఒడిస్సా వంటి ఇతర రాష్ట్రాల్లో పంట దిగుబడి బాగుండడంతో అక్కడ ధరలు ఇంతగా పెరగలేదని గుర్తు చేస్తున్నారు. మరోవైపు వర్షపాతంలో మార్పులు, వాతావరణ పరిస్థితులు కూడా మార్కెట్ సెంటిమెంట్ పై ప్రభావం చూపుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం మార్కెట్ ఇంటలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచిస్తున్నారు.

అర్హుల ఓట్లు తొలగించిన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలి

ఆలేరు అక్టోబర్:అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించి, ఆయనపై విచారణ జరపాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ డిమాండ్ చేశారు.సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను రద్దు చేయాలని, తొలగించిన అర్హుల ఓటు హక్కులను పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల కమిషనర్ నియామక విధానంలో మార్పులు చేయాలని, ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ కల్పించే నిబంధనలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జోగి రమేష్ కోడలి కారు ప్రమాదం!

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో : మాజీమంత్రి జోగి రమేష్ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఆమె కోడలు మేఘనా ప్రయాణిస్తున్న కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. అయితే ఈ ప్రమాదం వెనుక జోగి రమేష్ కుట్ర ఉంది అనేది మేఘనా తండ్రి చేస్తున్న ఆరోపణ. ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇది సంచలనంగా మారుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబానికి సంబంధించిన వివాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటికే ఆయనపై, కుమారుడు రాజీవ్తో సహా ఇతర కుటుంబ సభ్యులపై వరకట్ట వేధింపుల కేసులు, హత్యాయత్నం, గృహహింస ఆరోపణలతో కోడలు మేఘన కేసులు పెట్టారు. ఈ క్రమంలో ఈ నెల 15న మేఘన ప్రయాణిస్తున్న కారును ఓ ట్రావెల్ బస్సు ఢీకొంది. దీని వెనుక మాజీ మంత్రి జోగి రమేష్ హస్తం ఉందని బాధితులు ఆరోపించడం సంచలనగా మారింది.

ట్రావెల్ బస్సు ఢీ..

ఈనెల 15న జోగి మేఘన, ఆమె తండ్రి కృష్ణ విజయవాడ నుంచి తెలంగాణలోని కోదాడ వైపు కారులో వెళ్తున్నారు. ఆ సమయంలో వెనుక నుంచి అత్యంత వేగంగా వచ్చిన ఒక ప్రైవేటు ట్రావెల్ బస్సు వీరి కారును కొట్టింది. దీంతో కారు పాక్షికంగా ధ్వంసం అయింది. అయితే ఇది అనుకోకుండా జరిగిన సాధారణ ప్రమాదం కాదని.. తమను లక్ష్యంగా చేసుకుని జరిపిన హత్య ప్రయత్నం అయి ఉండవచ్చు అని మేఘన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈనెల 16న ప్రమాదంపై మేఘన తండ్రికి కృష్ణ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తనకు ఈ ఘటనపై అనుమానాలు ఉన్నాయని.. మాజీ మంత్రి జోగి రమేష్ పై అనుమానం ఉందని.. అందుకే లోతైన దర్యాప్తు జరపాలని ఆయన ఫిర్యాదులు కోరారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పెద్ద ఎత్తున నడిచిన పంచాయితీ..

మాజీ మంత్రి జోగి రమేష్ కోడలు మేఘన గతంలో తీవ్ర ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారంటూ ఆరోపించారు. అప్పట్లో జరిగిన పంచాయితీ సైతం బయటకు వచ్చింది. సంచలనంగా మారింది. మూడు నెలల కిందట మేఘన ఇబ్రహీంపట్నం పోలీసులతోపాటు రాష్ట్ర మహిళా కమిషన్, గవర్నర్ లను కూడా ఆశ్రయించి తమకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదనపు కట్నం కోసం వేధించడమే కాకుండా గతంలోనూ తమపై దాడులకు ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలోనే ఈ కారు ప్రమాదం జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. మాజీమంత్రి కుటుంబ ప్రమేయంపై పోలీసులు సమగ్ర ఆధారాలు సేకరిస్తున్నారా? లేదా? ఇది సాధారణ ప్రమాదమా? అనేది పోలీస్ విచారణలో తేలాల్సి ఉంది.

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం పెంచాలి: సీఎం రేవంత్‌రెడ్డి

'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఎస్ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రతినిధులు, కేంద్ర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని సీఎం పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో పోలీసింగ్ విధానాల్లోనూ నిరంతర సంస్కరణలు అవసరమని రేవంత్‌రెడ్డి అన్నారు. పోలీసులకు కేటాయించే నిధులను ఖర్చుగా కాకుండా మెరుగైన సమాజ నిర్మాణానికి, ప్రజల భద్రతకు చేసే పెట్టుబడిగా చూడాలని చెప్పారు. ప్రజలు సమర్థంగా పనిచేసే, నైతిక విలువలను పాటించే, పక్షపాతం లేకుండా వ్యవహరించే పోలీసు వ్యవస్థను ఆశిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించామని సీఎం తెలిపారు. దీనివల్ల ప్రతి పోలీసు కమిషనర్ తన పరిధిపై ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు ప్రస్తుతం కీలక సవాళ్లుగా మారాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సిబ్బందికి శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ప్రధాని అధ్యక్షతన జరిగిన ప్రగతి సమీక్ష సమావేశంలో గుర్తించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణను నక్సలిజం రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలీసుల కృషిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ విభాగానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతానికి పైగా స్కోరు ఇచ్చిందన్నారు. సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన డబ్బును తిరిగి ఇప్పించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందని పేర్కొన్నారు. ఆహార కల్తీని అరికట్టడం, ఔషధాల నియంత్రణ కోసం అమెరికా ఎఫ్‌డీఏ తరహాలో వివిధ శాఖల మధ్య సమన్వయం కల్పించేలా టీ-సేఫ్ విభాగాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చెరువులు, సరస్సులు, ఇతర జలవనరులను పరిరక్షించి పునరుద్ధరించడంలో హైడ్రా కృషికి ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణకు కూడా ఈ సంస్థ పనిచేస్తోందన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగంలో ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సీఎం పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టే పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తు తనకు అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, కర్ణాటక డీజీపీ ఎం.ఏ.సలీం, తమిళనాడు డీజీపీ మహేశ్ అగర్వాల్, పుదుచ్చేరి డీజీపీ షాలినీ సింగ్, లక్షద్వీప్ ఏడీజీపీ బి.శంకర్ జైస్వాల్, కేరళం ఐజీ అజితా బేగం, ఏపీ ఐజీపీ రవికృష్ణ, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తదితరులు పాల్గొన్నారు.

ఇప్పుడు ఆ ఉత్సాహం లేదంటున్న తెలంగాణ టెక్కీ!

ఒకే ఒక్క లాటరీ టికెట్ అతని తలరాతను మార్చేసింది. రాత్రికి రాత్రే వందల కోట్లకు అధిపతిని చేసింది. సరిగ్గా ఏడాది క్రితం యూఏఈలో అతిపెద్ద లాటరీ బహుమతి గెలుచుకున్న తెలంగాణకు చెందిన ఐటీ నిపుణుడు అనిల్‌కుమార్ బొల్ల, ఇప్పుడు తన జీవితం ఎలా మారిపోయిందో వివరిస్తున్నాడు. గతేడాది అక్టోబర్ 2025లో యూఏఈ లక్కీ డే డ్రాలో 100 మిలియన్ దిర్హమ్స్ (సుమారు రూ. 240 కోట్లు) గెలుచుకుని సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ డ్రాలో ఏకైక విజేతగా నిలిచిన అనిల్, ఆ భారీ విజయంతో తన జీవితం, ఆశయాలు పూర్తిగా మారిపోయాయని చెబుతున్నాడు. 29 ఏళ్ల అనిల్‌కుమార్, లాటరీ గెలిచిన తర్వాత తన కుటుంబానికే మొదటి ప్రాధాన్యత ఇచ్చాడు. తన తల్లి చిరకాల స్వప్నాన్ని నెరవేరుస్తూ ఆమెకు బంగారు హారం, ఉంగరాలు, గాజులు కొనివ్వగా, ఆనందంతో ఆమె కన్నీళ్లు పెట్టుకుందని గుర్తుచేసుకున్నాడు. సేంద్రియ వ్యవసాయం చేయాలన్న తన తండ్రి కోరికను తీర్చేందుకు వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి బహుమతిగా ఇచ్చాడు. అయితే, తన తండ్రి ఎంతో ఇష్టపడి కట్టుకున్న ఇంట్లోనే తమ కుటుంబం ఇప్పటికీ నివసిస్తోందని తెలిపాడు. ఈ ఏడాది కాలంలో భారత్‌తో పాటు యూఏఈలోని అబుదాబి ఎయిర్‌పోర్ట్, దుబాయ్ మెరీనా వంటి ఖరీదైన ప్రాంతాల్లో ఆస్తులను కొనుగోలు చేశాడు.

2 కార్పొరేషన్లు..2 మున్సిపాలిటీల్లో..!

నామినేషన్ల గడువు పెంపు

తలెత్తిన కడప, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ లతోపాటు మైదకూరు, రాజంపేట మున్సిపాలిటీలో నామినేషన్ల తాకలకు తిరిగి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఈ నాలుగు పట్టణ స్థానిక సంస్థల్లో అర్హులైన అభ్యర్థులు నిర్భయంగా నామినేషన్లు వేసేందుకు వీలుగా మార్గదర్శకాలు జారీ చేసింది.

కడప కార్పొరేషన్ లో..

కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11 వార్డుల్లో నామినేషన్ల దాఖలుకు మరోసారి అవకాశం కల్పించారు. కార్పొరేషన్ పరిధిలోని 6, 11,13, 15,16,17,24,31, 34, 52, 55 డివిజన్లలో ఈ ప్రక్రియ తిరిగి ప్రారంభం కానుంది. రాజంపేట మున్సిపాలిటీలోని 11 వార్డులలో నామినేషన్ల గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మైదాకూరుకు సంబంధించి మొత్తం 32 వార్డుల్లోనూ నామినేషన్ల గడువును పొడిగిస్తూ నూతన అవకాశం కల్పించింది రాష్ట్ర ఎన్నికల సంఘం. అలాగే తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వార్డులలో నామినేషన్ల ప్రక్రియను మళ్లీ ప్రారంభించనున్నారు. ఇవన్నీ పూర్తయిన తర్వాత ఈ నెల 25న ఎన్నికల బరిలో నిలిచే మున్సిపల్ అభ్యర్థుల జాబితాను ప్రకటించనుంది రాష్ట్ర ఎన్నికల సంఘం.

అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో..

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అయిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అధికార కూటమి నేతలు దౌర్జన్యాలకు పాల్పడ్డారని.. బలవంతపు ఏకగ్రీవాలు చేసుకున్నారంటూ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. మొత్తం 19 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గురించి ఈ పిటిషన్ లో ప్రస్తావించారు. కనిగిరి దర్శి, పుంగనూరు, మాచర్ల, పిడుగురాళ్ల వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో అభ్యర్థులను భౌతికంగా అడ్డుకున్నారని ఫిర్యాదు చేసింది. వీటిపై అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకుంటూ అందిన దరఖాస్తులు, ఎలక్ట్రానిక్ ఆధారాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలు నిర్ధారించుకున్న తర్వాత నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోర్టు స్పష్టంగా ఆదేశించింది. కానీ అన్ని జిల్లాల కలెక్టర్ల నుంచి నివేదికలు అందుకున్న ఎన్నికల సంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అయితే మారిన షెడ్యూల్ తో పోలింగ్ తేదీ కూడా మారింది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 1న పోలింగ్ జరగనుంది.

తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్..
ఏర్పాట్లపై మంత్రి శ్రీహరి సమీక్ష

హైదరాబాద్, అక్టోబర్ 23: గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభకు జాతీయ స్థాయిలో సత్తా చాటే అవకాశం కల్పించేందుకు తెలంగాణ సిద్ధమవుతోంది. డిసెంబర్‌లో రాష్ట్రంలో ఖేలో ఇండియా పోటీలు జరగనున్న నేపథ్యంలో క్రీడాకారుల ఎంపిక నుంచి మైదానాల సిద్ధత వరకు అన్ని ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది. డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

27 క్రీడాంశాల్లో ప్రతిభకు పరీక్ష

ఖేలో ఇండియా పోటీల కోసం 27 క్రీడాంశాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ఎంపిక చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రక్రియలో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా ప్రతిభ ఆధారంగానే ఎంపికలు జరగాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసి, యువతకు తగిన అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు వివరించారు.

క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు

పోటీల్లో పాల్గొనే వారికి అవసరమైన శిక్షణ, పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. పోటీలు జరిగే స్టేడియాలను సిద్ధం చేయడంతో పాటు, అవసరమైన క్రీడా పరికరాలు, ఇతర మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు. క్రీడాకారులకు వైద్య సేవలు, వసతి, రవాణా సదుపాయాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం

ఖేలో ఇండియా పోటీల నిర్వహణను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏర్పాట్ల పురోగతిని పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే స్థాయిలో పోటీల నిర్వహణ ఉండాలని, ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 | శనివారం | 24-10-2026


శివన్నగూడ రిజర్వాయర్ పూర్తి చేయడమే కూసుకుంట్ల చిరకాల స్వప్నం!

మునుగోడు రైతుల సాగునీటి కష్టాలకు పరిష్కారం చూపాలి

ప్రాజెక్టు పేరుతో రాజకీయాలు చేసే నాయకులను ప్రజలు గమనించాలి

ఇన్నెండ్ల తరువాత ప్రజలు గుర్తుకు రావడం.. వారి సమస్యలను రాజకీయం చెయ్యడం సరికాదు..

మాజీ ఎంపీటీసీ ఊరిపక్క నగేష్



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మునుగోడు నియోజకవర్గ రైతుల సాగునీటి కష్టాలు తీర్చి, ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, ఫ్లోరోసిస్ మహమ్మారిని తరిమికొట్టాలనే లక్ష్యంతో, చేపట్టిన శివన్నగూడ రిజర్వాయర్‌ను పూర్తి చేయడమే, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చిరకాల స్వప్నమని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఊరిపక్క నగేష్ పేర్కొన్నారు. ప్రజల నీటి అవసరాలను తీర్చాల్సిన కీలక ప్రాజెక్టు విషయంలో రాజకీయాలకు తావివ్వకుండా, పనులు పూర్తి చేయడంపైనే నాయకులు దృష్టి సారించాలని సూచించారు. మునుగోడు ప్రాంతంలో సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా, శివన్నగూడ రిజర్వాయర్ నిర్మాణానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నగేష్ గుర్తుచేశారు. 2015 జూన్ 12న అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని తెలిపారు. అప్పట్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రాజెక్టు నిర్మాణానికి అడుగులు పడ్డాయని పేర్కొన్నారు. నీటి వనరులు అందుబాటులోకి వస్తేనే రైతులకు సాగు భరోసా లభిస్తుందని, వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని అన్నారు. ఈ నేపథ్యంలో శివన్నగూడ రిజర్వాయర్ మునుగోడు ప్రాంత ప్రజల ఆశలకు ప్రతీకగా నిలుస్తోందని వివరించారు. శివన్నగూడ రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 11.96 టీఎంసీలు కాగా, ప్రాజెక్టు ద్వారా సుమారు 1.55 లక్షల ఎకరాల వ్యవసాయ భూమికి సాగునీరు అందించే అవకాశం ఉందని నగేష్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతో పాటు, ప్రజల తాగునీటి అవసరాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో సురక్షిత తాగునీరు అందుబాటులోకి రావడం ప్రజారోగ్యపరంగా ఎంతో కీలకమని పేర్కొన్నారు. తరతరాలుగా నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు, ఈ ప్రాజెక్టు పూర్తయితే గొప్ప ఊరట లభిస్తుందని అన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రిజర్వాయర్ నిర్మాణం ఇంకా పూర్తికాకపోవడం బాధాకరమని నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా సంబంధిత ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. రైతుల సాగునీటి అవసరాలను, ప్రజల తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని పనుల పురోగతిపై దృష్టి సారించాలని సూచించారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మునుగోడు ప్రాంతంలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి అందడమే కాకుండా, తాగునీటి సమస్య పరిష్కారానికి కూడా మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. అందుకే రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శల కంటే ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన చర్యలే ముఖ్యమని స్పష్టం చేశారు. శివన్నగూడ రిజర్వాయర్ పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించే, డబ్బున్న కొత్త నాయకుల తీరును ప్రజలు గమనించాలని ఊరిపక్క నగేష్ సూచించారు. ఎన్నో ఏండ్ల నుండి మునుగోడును పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్, సమస్య ఇప్పుడు యాదికి వచ్చిందా అని ప్రశ్నించారు. సొంత ప్రయోజనాల కోసం ప్రజల సమస్యలను తెలుసుకొని, ఆ సమస్యలపై రాజకీయం చెయ్యడం సరికాదన్నారు. కోట్లల్లో ఖర్చుచేస్తూ హంగామా చెయ్యడం, పార్టీ రంగులను పూసుకుంటూ తన గుర్తింపు కోసం ప్రజలను వాడుకోవడం విడ్డూరమన్నారు. ఇప్పటి వరకు ప్రజల మేలు కోరని వ్యక్తులు, నేడు మీద మీద పడుతూ చేస్తున్న హంగామా వెనుక, రాజకీయ స్వలాభమే ఎజెండాగా కనపడుతుందన్నారు. రాజకీయాల్లో నాయకులు వస్తుంటారు, పోతుంటారని కానీ, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే పనులే చిరస్థాయిగా నిలుస్తాయని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు గురించి మాట్లాడటమే కాకుండా, దాని నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేయడంలోనే నాయకుల చిత్తశుద్ధి బయటపడుతుందని అన్నారు. రైతులకు సాగునీరు అందించడం, ప్రజలకు సురక్షిత తాగునీరు కల్పించడం, ఫ్లోరోసిస్ సమస్యను తగ్గించే చర్యలు చేపట్టడం వంటి అంశాలే ప్రాధాన్యతగా ఉండాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చేసిన ఉద్యమాలు ప్రాజెక్టుల ప్రారంభం కోసం ఆయన చేసిన కృషిని నగేష్ మరో సారి గుర్తు చేశారు. శివన్నగూడ రిజర్వాయర్‌ను త్వరితగతిన పూర్తి చేసి మునుగోడు రైతుల సాగునీటి కలను సాకారం చేయాలని, ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని నామాపురం మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఊరిపక్క నగేష్ డిమాండ్ చేశారు.



‘సర్’ ప్రక్రియను రద్దు చేయాలి

అదనపు కలెక్టర్ రాములకు ప్రజా, రైతు సంఘాల వినతి

మంచిర్యాల అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా, రైతు సంఘాల నాయకులు మంచిర్యాల అదనపు కలెక్టర్ పి. చంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండు బానేష్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు లాల్‌కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియతో అర్హులైన ఓటర్లకు నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లిం, క్రైస్తవ మైనారిటీలతో పాటు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వర్గాల ఓట్లను తొలగిస్తున్నారని వారు ఆరోపించారు.ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాలని, ఓటు హక్కును కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని, తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలో చేర్చాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో బోడెంకి చందు (ఏఐకేఎస్), గోగర్ల శంకర్ (ఏఐకేకేఎస్), ప్రకాష్ (సీఐటీయూ), ఇందారపు రాజేష్ (ఏఐకేఎస్), దొండ ప్రభాకర్ (ఏఐకేఎంఎస్), మహేష్ (డీవైఎఫ్ఐ), రాములు (రజక సంఘం), ప్రేమ్‌కుమార్, వేల్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సత్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

పవన్ కుమార్ తో మర్యాద పూర్వక భేటీ



ఎల్బీనగర్ అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్)కొత్తపేట డివిజన్ పరిధిలోని సత్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు శుక్రవారం బీజేపీ కార్యాలయంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ, కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, కాలనీల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పవన్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, అధ్యక్షులు పెంటయ్య, ఉపాధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, నగేష్, జనరల్ సెక్రెటరీ టీ.వీ రమణ, అడిషనల్ సెక్రటరీ రవీందర్, ట్రెజరర్ శశిధర్, జాయింట్ సెక్రెటరీ అంజి రెడ్డి, నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నటరాజు, లీగల్ అడ్వైజర్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఎస్‌యూఐ నేత మహేష్ గౌడ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రిని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి



సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బలుగూరి మధు

వరంగల్ క్రాస్ రోడ్డు చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు చౌరస్తాలో సీఐటీయూ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం,కేవీపీఎస్ వంటి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బలుగూరి మధు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్, సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ చర్యల వల్ల బీజేపీకి రాజకీయంగా ప్రయోజనం కలిగే అవకాశం ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని, ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై స్వతంత్ర విచారణ జరిపించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, ఓటర్ల తొలగింపులకు స్పష్టమైన కారణాలు వెల్లడించాలని కోరారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రత, పారదర్శకతపై తలెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను సమీక్షించాలని, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాలపై వచ్చిన ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఊరడి సుదర్శన్ రెడ్డి, వడ్లమూడి నాగేశ్వరరావు, ప్రజా నాట్యమండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ, రైతు సంఘం ఏదులాపురం మున్సిపాలిటీ కార్యదర్శి తోట పెద్ద వెంకటరెడ్డి, అధ్యక్షులు ధనియాకుల రామన్న, కేవీపీఎస్ మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు, ప్రజానాట్యమండలి ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఏపూరి లింగయ్య, ఏదులాపురం మండల కార్యదర్శి శానం వీరబాబు, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు మునిగంటి యాదగిరి, కొట్టే రామయ్య, సిఐటియు మండల నాయకులు కస్తాల ఆంటోనీ, ఏటుకూరు ప్రసాదరావు, పుల్లయ్య, రైతు సంఘం మండల నాయకులు కర్లపూడి వెంకటేశ్వర్లు, దొడ్డా వెంకటప్పయ్య, ఐద్వా పాలేరు డివిజన్ కార్యదర్శి పెండ్యాల సుమతి, నాయకులు నందిగామ నాగరాజు, గుడిపల్లి ఉదయ్, పొన్నెకంటి అనీష్ , వెంకటేష్, గోగుల నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదరికాన్ని అధిగమించి పీజీ మెడికల్‌లో రాణించిన డాక్టర్ రూత్ జాన్ పాల్



క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా: ఖమ్మం నగరంలోని రమణగుట్ట మురికివాడకు చెందిన కొయ్యల రూత్ జాన్ పాల్ పేదరికాన్ని అధిగమించి వైద్య విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు . నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఆమె ఎన్నో కష్టనష్టాలు , అవమానాలను ఎదుర్కొంటూ చదువే లక్ష్యంగా ముందుకు సాగారు . తల్లి దండ్రుల దగ్గర ఉంటూ హైస్కూల్ , ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన అనంతరం వైద్య విద్యపై ఉన్న ఆసక్తితో ఖమ్మంకు చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ కేవీ కృష్ణారావు తదితరుల సహకారంతో హైదరాబాద్‌లో ఎంసెట్ కోచింగ్ తీసుకున్నారు . అనంతరం ఎంబీబీఎస్ పూర్తి చేసి , హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ విభాగంలో పీజీ వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి తన ప్రతిభను చాటుకున్నారు . పేదరికం తన లక్ష్యానికి అడ్డుకాదని నిరూపించిన డాక్టర్ రూత్ జాన్ పాల్‌ను పలువురు అభినందించారు . పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు , నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచి సమాజ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు .

అంగరంగ వైభవంగా దుర్గామాత శోభాయాత్ర





క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో శంకరానంద స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ఊరేగింపు శోభయాత్ర నారాయణపురం పురవీధుల గుండా అంగరంగ వైభవంగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి డీజే చప్పులతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి దీక్షలో ఉన్న మహిళలు యువకులు పాల్గొన్నారు

సస్పెన్షన్ ఎత్తివేత.. కాంగ్రెస్‌లో నా ప్రయాణం కొనసాగుతుంది

పార్టీ సిద్ధాంతాలు, కార్యకర్తలే నా బలం.. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా: శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) తనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయడంతో కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ ప్రయాణం తిరిగి కొనసాగించనున్నట్లు కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తెలిపారు. తన వివరణను పరిశీలించిన పార్టీ క్రమశిక్షణ చర్యల కమిటీ సస్పెన్షన్‌ను అధికారికంగా ఎత్తివేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ నాయకత్వానికి, క్రమశిక్షణ చర్యల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవికి, కమిటీ వైస్ చైర్మన్ శ్యామ్ మోహన్ అనంతులకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకత్వానికి శేరి సతీష్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పదవుల కంటే పార్టీ నిబద్ధతే ముఖ్యం


కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రస్థానానికి పునాది అని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పార్టీ సిద్ధాంతాలను, కార్యకర్తలను వీడకుండా ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు. పదవులు శాశ్వతం కాదని, పార్టీ పట్ల నిబద్ధత, విశ్వాసం, క్రమశిక్షణే శాశ్వతమని పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచి, కష్టకాలంలో అండగా నిలిచిన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు.

పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యం

తనకు పదవులు ముఖ్యం కాదని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని శేరి సతీష్ రెడ్డి పేర్కొన్నారు. అధికారం కంటే కాంగ్రెస్ కార్యకర్తల అభిమానం తనకు గొప్ప బలమని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా పార్టీ భవిష్యత్తు కోసం పనిచేస్తానని తెలిపారు. పార్టీ క్రమశిక్షణను గౌరవిస్తూ,



TELANGANA PRADESH CONGRESS COMMITTEE
GANDHI BHAVAN, HYDERABAD – 500001

Phone : 040-24603718
040-24602484
Fax : 040-24602383
040-24601254

To
Sri Sheri Satish Reddy,
Former President,
Kukatpally Town Congress Party.

Sub: Revocation of Suspension Order – Reg.

The Disciplinary Action Committee (DAC) of the Telangana Pradesh Congress Committee (TPCC) has carefully examined the explanation submitted by you on 01.10.2026 and decided to revoke your suspension.

You are hereby advised to adhere to the party's discipline and guidelines and to work in close coordination with the local Congress leaders and the District Congress Committee (DCC) President to strengthen the party and prepare for the forthcoming elections.

Shyam Mohan Anantula
Vice Chairman, DAC-TPCC

(Dr. MALLU RAVI, MP)
Chairman,
TPCC - DAC

AI-generated content

స్థానిక నాయకత్వంతో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సస్పెన్షన్ ఎత్తివేతతో తన రాజకీయ ప్రయాణంలో మరో ముఖ్యమైన ఘట్టం ప్రారంభమైందని పేర్కొన్న శేరి సతీష్ రెడ్డి, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కాంగ్రెస్ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని వెల్లడించారు.

శక్తి నగర్‌లో 15 ఏళ్ల రహదారి సమస్యకు తాత్కాలిక పరిష్కారం!

వడ్డేపల్లి రాజేశ్వరరావు చొరవతో మట్టి రోడ్డు నిర్మాణం.. స్థానికులకు ఊరట





కూకట్ పల్లి: అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్) : కూకట్‌పల్లి నియోజకవర్గం ఖైతలాపూర్ డివిజన్ పరిధిలోని శక్తి నగర్‌లో గత 15 ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఎట్టకేలకు తాత్కాలిక పరిష్కారం లభించింది. వైట్ వాటర్ అపార్ట్‌మెంట్స్ సమీపంలో రహదారి నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు చొరవ తీసుకోవడంతో మట్టి రోడ్డు నిర్మాణం పూర్తయింది. దీంతో ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజలకు కొంత ఉపశమనం లభించింది. గత వారం స్థానిక డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు, రహదారి నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు తనవంతు సహకారం అందించారు. ఈ క్రమంలో నిర్మాణ పనులు పూర్తికావడంతో నూతనంగా ఏర్పాటుచేసిన రహదారిని వడ్డేపల్లి రాజేశ్వరరావు, డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు.


15 ఏళ్ల నిరీక్షణకు తాత్కాలిక ఉపశమనం

శక్తి నగర్‌లోని వైట్ వాటర్ అపార్ట్‌మెంట్స్ సమీపంలో సరైన రహదారి లేకపోవడంతో స్థానికులు చాలాకాలంగా రాకపోకల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం చేపట్టిన ప్రయత్నాల్లో భాగంగా తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మించడం ద్వారా ప్రజలకు కనీస రవాణా సౌకర్యం కల్పించారు. రహదారి అందుబాటులోకి రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధికి భవిష్యత్తులోనూ సహకరిస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకులకు తమ మద్దతు ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం అందరి బాధ్యత అని అన్నారు. గత 15 ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక స్థానికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మాణానికి సహకరించినట్లు తెలిపారు. ప్రజలకు కనీస రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేపట్టామని వివరించారు. శక్తి నగర్ కాలనీ అభివృద్ధికి అవసరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తామని ఆయన స్పష్టం చేశారు. రహదారి నిర్మాణానికి కృషి చేసిన డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ఇతర నాయకులను అభినందించారు. రాబోయే రోజుల్లో కూకట్‌పల్లి లో భారతీయ జనతా పార్టీ పతాకాన్ని ఎగురవేస్తామని ఆయన పేర్కొన్నారు. పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు విజయ భవాని, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, ఇతర వెనుకబడిన తరగతుల విభాగం జిల్లా అధికార ప్రతినిధి కోడిచెర్ల వినోద్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తూము శైలేష్, ఐలయ్య, జీవన్, శేఖర్ గుప్తా, పిట్ల మనోహర్, ఈ. సాయి, స్థానిక డివిజన్ నాయకులు రాజేందర్ గౌడ్ (బబ్లు), మనోజ్, శ్రీనివాస్ చారి, కృష్ణ యాదవ్, చక్రవర్తి, వంశీ నేతతో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్/న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

మానవత్వం చాటుకున్న ఎడమల భోజేందర్ రెడ్డి


అస్వస్థతకు గురైన అన్నదమ్ములకు నిత్యావసరాల సాయం!

ఆపదలో ఉన్నామంటే చాలు 'నేనై ఉన్నా' అంటూ కదలివచ్చిన నేత

రవి – రాకేష్ కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ

హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన మల్లన్నపేట్ గ్రామస్తులు

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ అండగా నిలుస్తూ ఎడమల భోజేందర్ రెడ్డి మరోసారి తన ఉదారతను, మానవత్వాన్ని చాటుకున్నారు. గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ గ్రామానికి చెందిన గాదం రవి, రాకేష్ అనే అన్నదమ్ములు ఇద్దరూ తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న భోజేందర్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. అనంతరం ఆ కుటుంబ పోషణకు ఆసరాగా నిలిచేందుకు ఉచితంగా బియ్యం మరియు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాధితులకు ఎలాంటి సహాయం కావాలన్నా ముందుంటానని హామీ ఇచ్చారు. గ్రామస్తుల



ప్రశంసలు:ఎల్లప్పుడూ ప్రజాసేవలో ఉంటూ, తమ గ్రామంలోని పేద కుటుంబానికి అండగా నిలిచి ఆర్థికంగా భరోసానిచ్చిన ఎడమల భోజేందర్ రెడ్డికి మల్లన్నపేట్ గ్రామ ప్రజలు మరియు యువత ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన సేవా దృక్పథం ఎంతోమందికి ఆదర్శనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో బీజేపీ జాతీయ సెల్స్ కన్వీనర్ వి.డి. శర్మ (విష్ణు దత్ శర్మ), బీజేపీ జాతీయ ఆల్ సెల్స్ జాయింట్ కో-ఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి లకు పార్టీ నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలను శంకర్ రెడ్డి స్వాగతం పలికారు

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

కథలాపూర్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ

ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి:

రాత్రి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి, సైబర్ నేరాలపై అప్రమత్తత ముఖ్యం



జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి మరియు ప్రజలకు అందుతున్న సేవల తీరును పరిశీలించే క్రమంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఆయన పరిశీలించారు. అలాగే బీట్ వ్యవస్థ అమలు తీరు, రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా మరియు స్టేషన్ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా ఆరా తీశారు.

పోలీస్ సిబ్బందికి ఎస్పీ కీలక ఆదేశాలు: తనిఖీల అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు పూర్తిస్థాయిలో భద్రతాభావం కల్పించడంలో 'విజిబుల్ పోలీసింగ్' కీలక పాత్ర పోషిస్తుందని, సిబ్బంది అందరికీ తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలన్నారు.

ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక దృష్టి: రాత్రివేళ పెట్రోలింగ్: రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా ఉంచాలి.యువతకు మాదకద్రవ్యాలపై అవగాహన: యువత డ్రగ్స్ బారిన పడకుండా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.సైబర్ నేరాల నియంత్రణ: గ్రామాలు, విద్యాసంస్థలు, వ్యాపార కేంద్రాల్లో సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలి. ఓటీపీ, కేవైసీ మోసాలు, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు మరియు 'డిజిటల్ అరెస్ట్' వంటి సైబర్ నేరాల పట్ల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. రోడ్డు భద్రత: రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలి. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడంతో పాటు ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహనాల నడపడం, మోడిఫైడ్ సైలెన్సర్ల వినియోగంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఎస్ఐ రవి కిరణ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షుడిగా పారంద సాయి

పార్టీ బలోపేతానికి, యువత అభ్యున్నతికి కృషి చేస్తా: పారంద సాయి



రంగారెడ్డి, క్రైమ్ మిర్రర్: భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రంగారెడ్డి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షుడిగా పారంద సాయి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సాయిరాం గౌడ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పారంద సాయి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన బీజేపీ, బీజేవైఎం రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు యువతను భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యువజన సంక్షేమ పథకాలను యువతకు, ప్రజలకు విస్తృతంగా తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తూ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పారంద సాయి తెలిపారు.

రికవరి ఏజెంట్ గంజాయి విక్రేతగా మారాడు

విశ్వసనీయ సమాచారంతో గుట్టు రట్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిక్ ఛావునీలో ఘటన.

నిషేధిత గంజాయి, పాపితో పాటు రెండు తుపాకులు, ఒక పిస్టల్ స్వాధీనం





గండిపేట్ క్రైమ్ మిర్రర్: ఓ రికవరి ఏజెంట్ గంజాయి విక్రేతగా అవతారం ఎత్తాడు. అంతేకాదు మారణాయుదాలు కలిగి ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. విశ్వసనీయ సమాచారం దాడులు నిర్వహించిన ఎక్సైజ్ పోలీసులు నింధితుని నివాసం నుండి గంజాయి, పాపిస్ట్రాప్ తోపాటు రివాల్వర్, రెండు తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాత్రి రాజేంద్రనగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నగర ఎక్సైజ్ అండ్ ప్రొహిబీషన్ డిప్యూటీ కమీషనర్ ఎ.శ్రీనావాస్ రెడ్డి వెల్లడించారు.

విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం సిక్ ఛావునీలో నివాసం ఉండే రంజీత్ సింగ్ కుమారుడు సర్దార్ రాజా సింగ్ (39) ఇంటి పై ఎక్సైజ్ పోలీస్ దాడి చేశారు. ఈ దాడుల్లో సర్దార్ రాజా సింగ్ నుంచి నిషేధిత మాదక ద్రవ్యాలతో పాటు ఆయుధాలను గుర్తించినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎ. శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. నింధితుడిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 1.5 కిలోల ఎండు గంజాయి, 1.13 కిలో పాపి స్ట్రాప్(గసగసాల చెట్టు పువ్వులు, బెరడుతోట పాటు రెండు తుపాకులు, ఒక పిస్టల్, ఐదు రౌండ్ల తూటాలు, వాటిలో ఒక తూటా లోడ్ చేసి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.విచారణలో నింధితుడు గంజాయిని మంగల్‌హాట్‌కు చెందిన రాహుల్ అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేయగా, పిస్టల్‌ను మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన గుర్తుతెలియని వ్యక్తి నుంచి కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నాడు. కానీ, తుపాకీ, తూటాలకు సంబంధించి సరైన వివరాలు తెలియజేయలేదని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఇదిలా ఉండగా నింధితుడు సర్దార్ రాజా సింగ్ వృత్తిరీత్యా రికవరి ఏజెంట్ కాగా, ప్రవృత్తి గంజాయి విక్రయించి డబ్బు సంపాధించడం లక్ష్యంగా చేసుకున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎ. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎక్సైజ్ దూల్‌పేట్ సిఐ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ ఎక్సైజ్ సిఐ నజీర్ పాషా విచారణ చేపట్టి తదుపిరి విచారణ నిమ్మిత్తం లా అండ్ ఆర్డర్ పోలీసులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు...

వనస్థలిపురంలో జోయాలుక్కాస్ 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'

ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శన..

రూ.లక్షకు పైగా కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం



హైదరాబాద్, క్రైమ్ మిర్రర్ : ప్రపంచ ప్రఖ్యాత ఆభరణాల సంస్థ జోయాలుక్కాస్ హైదరాబాద్ నగరంలోని వనస్థలిపురం షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'ను ప్రారంభించింది. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ ప్రత్యేక ప్రదర్శనలో వజ్రాభరణాల అద్భుతమైన డిజైన్లు, సరికొత్త ఆవిష్కరణలు, సంప్రదాయ కళాత్మకతను ప్రతిబింబించే ఆభరణాలు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. పెళ్లిళ్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన అద్భుతమైన నగల సెట్ల నుంచి రోజువారీ వినియోగానికి అనువైన ఆధునిక వజ్రాభరణాల వరకు విభిన్న డిజైన్లను ఈ ప్రదర్శనలో ప్రదర్శిస్తున్నారు. సంప్రదాయ సొబగులకు ఆధునిక శైలిని జోడిస్తూ రూపొందించిన ఈ ఆభరణాలు వినియోగదారులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఎంపిక చేసిన ప్రత్యేక డిజైన్లు పరిమిత కాలం పాటు మాత్రమే అందుబాటులో ఉంటాయని సంస్థ తెలిపింది.

రూ.లక్ష కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం

ఈ ప్రత్యేక ప్రదర్శన సందర్భంగా వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్‌ను ప్రకటించారు. ప్రదర్శన సమయంలో రూ.1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలను కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడికి ఉచితంగా ఒక బంగారు నాణెం అందించనున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ ఆఫర్‌తో వినియోగదారులకు మరింత ప్రత్యేకమైన షాపింగ్ అనుభవాన్ని అందించనున్నారు. వజ్రాభరణాల నైపుణ్యం, నాణ్యత, సౌందర్యం, ఆధునిక డిజైన్ల సమ్మేళనంగా నిలిచే ఈ 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' ఆభరణాల ప్రియులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వనస్థలిపురంలోని జోయాలుక్కాస్ షోరూమ్‌ను సందర్శించి ఈ ప్రత్యేక వజ్రాభరణాల కలెక్షన్‌ను వీక్షించవచ్చు.

సామాన్యులపై దౌర్జన్యాన్ని సహించేది లేదు

పాలకీడు ఎస్ఐ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి

బీఆర్ఎస్ యువజన నాయకులు పెరుమాళ్ల సతీష్



క్రైమ్ మిర్రర్,పాలకీడు : సామాన్యులపై పోలీసులు దౌర్జన్యం సహించేది లేదనీ సామాన్య ప్రజలపై పోలీసుల దౌర్జన్యం, అక్రమ దాడులు , వేధింపులు ఏమాత్రం సహించరానివనీ, ప్రజాస్వామ్యంలో చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే చట్టాన్ని ఉల్లంఘించి సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే పేదలకు న్యాయం ఎలా జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి సంఘటనలు పరిపాటి అయిందని పెరుమాళ్ల సతీష్ అన్నారు . శుక్రవారం పాలకీడు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మాట్లాడుతూ పాలకీడు ఎస్సై కోటేష్ గుడుగుంట్ల పాలెం గ్రామానికి చెందిన సాయి అనే యువకుడ్ని నువ్వు ఫోన్ చేసి ఎవరినో బెదిరించినావని చెప్పి పోలీసులు పోలీస్ స్టేషన్ కు తీసుకుపోయి విచక్షణ రహితంగా కొట్టి గాయపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే న్యాయం చేయడానికి ఉన్న పోలీసులే కేవలం ఒక వర్గానికి కొమ్ముకాయడం బాధాకరమని అన్నారు.భారత రాజ్యాంగంలోని పేజీలలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయి కానీ సమాజంలో ఆ సమాన హక్కులు ఎక్కడ కూడా కనిపించకుండా పోతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ తక్షణమే ఈ సంఘటనపై స్పందించి విచారణ జరిపి ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో వినయ్, సుధీర్ ,మధు,నరేందర్, నవీన్ ,సందీప్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ 65పై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రమాద ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్పీ సంయుక్త పరిశీలన



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 23: జాతీయ రహదారి 65పై రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పటాన్‌చెరు నుంచి జహీరాబాద్ వరకు రహదారిపై తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను వారు సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించి, భవిష్యత్తులో ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో రహదారి భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడంతోపాటు, అవసరమైన సూచిక బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు సంభవించకుండా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, రూరల్ ఇన్‌స్పెక్టర్ నయీముద్దీన్, ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేష్, కొండాపూర్ ఇన్‌స్పెక్టర్ సుమన్ కుమార్‌తోపాటు రవాణా శాఖ, ఎన్‌హెచ్ఏఐ అధికారులు పాల్గొన్నారు.

విజయదశమి సందర్భంగా మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొద్దిసేపు ఇరువురు నేతలు మాట్లాడుకుంటూ పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. విజయదశమి పర్వదినం ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధిని అందించాలని ఆకాంక్షించారు.

నార్సింగి మున్సిపల్ సర్కిల్-45 కార్యాలయాన్ని మణికొండకు తరలించాలి

రూ.18.5 కోట్లతో నిర్మించిన భవనం నిరుపయోగంగా ఎందుకు?

మౌలిక సదుపాయాల కొరతతో నార్సింగి కార్యాలయంలో ప్రజలు, సిబ్బంది ఇబ్బందులు



గండిపేటక్రైమ్ మిర్రర్: ప్రజాధనంతో నిర్మించిన నూతన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, నార్సింగి మున్సిపల్ సర్కిల్-45 కార్యాలయాన్ని మణికొండకు తక్షణమే తరలించాలని బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు డిమాండ్ చేశారు. రూ.18.5 కోట్ల వ్యయంతో నిర్మించిన భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, దానిని వినియోగించకుండా వదిలేయడం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మణికొండలో నిర్మించిన నూతన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని 2025 నవంబర్‌లో రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. తొలుత మణికొండ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంగా దీనిని వినియోగించారు. అనంతరం మణికొండ మున్సిపాలిటీ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం కావడంతో, ఈ భవనాన్ని నార్సింగి మున్సిపల్ సర్కిల్-45 డిప్యూటీ కమిషనర్ కార్యాలయంగా కొంతకాలం ఉపయోగించారు. అయితే, గత పది నెలలుగా ఈ భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగించడం లేదని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. మరోవైపు, నార్సింగిలోని ప్రస్తుత కార్యాలయంలో తగిన స్థలం, పార్కింగ్ సదుపాయం, సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో సిబ్బంది, వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అన్ని మౌలిక సదుపాయాలతో నిర్మించిన మణికొండ భవనాన్ని పక్కనపెట్టి, సౌకర్యాల కొరత ఉన్న నార్సింగి కార్యాలయంలోనే కార్యకలాపాలు కొనసాగించాల్సిన అవసరం ఏమిటని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. కొత్త భవనాన్ని ఉపయోగించకుండా ఉంచడానికి గల కారణాలను సంబంధిత అధికారులు ప్రజలకు వివరించాలని కోరారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడంతో పాటు, కార్యాలయ సిబ్బందికి అనుకూలమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు పేర్కొన్నారు. ప్రజాధనం వృథా కాకుండా చూడాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. రూ.18.5 కోట్లతో నిర్మించిన మణికొండ కార్యాలయ భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి, నార్సింగి మున్సిపల్ సర్కిల్-45 కార్యాలయాన్ని అక్కడికి తరలించాలని బీఆర్ఎస్ స్థానిక నాయకులు కోరారు. ఈ విషయంపై అధికారుల స్పందన తెలియాల్సి ఉంది.



పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలి

నవంబర్ 6లోపు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి


బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోలన్ సుభాష్‌రెడ్డి

గండిపేటక్రైమ్ మిర్రర్: రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని పట్టభద్రులందరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కోలన్ సుభాష్‌రెడ్డి కోరారు. ప్రతి డివిజన్ పరిధిలో ఒక్క పట్టభద్రుడు కూడా ఓటు నమోదు చేసుకోకుండా మిగిలిపోకూడదని ఆయన సూచించారు. ఈ మేరకు హైదర్‌గూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన ఈ సమావేశంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంపై చర్చించారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలో అర్హులైన పట్టభద్రులందరూ నవంబర్ 6లోపు ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోలన్ సుభాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. పట్టభద్రులకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చైతన్యపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎవరూ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని పార్టీ నాయకులకు సూచించారు.

రంగారెడ్డి జిల్లాకు ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు చేయాలి

కార్మికుల మెరుగైన వైద్యం కోసం ఏఐటీయూసీ పోరాటం

ఈఎస్ఐ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేత



గండిపేట(క్రైమ్ మిర్రర్): పారిశ్రామికంగా, ఐటీ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగారెడ్డి జిల్లాకు మల్టీ సూపర్ స్పెషాలిటీ సదుపాయాలతో కూడిన ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో లక్షలాది మంది పరిశ్రమల కార్మికులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విమానాశ్రయ సిబ్బంది పనిచేస్తున్నప్పటికీ, వారికి అందుబాటులో పూర్తిస్థాయి ఈఎస్ఐ వైద్య సదుపాయాలు లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఏఐటీయూసీ ప్రతినిధి బృందం ఈఎస్ఐ డైరెక్టర్ ప్రియరంజన్ సిన్హాను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ బృందంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పద్ధతి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ.. షాద్‌నగర్ నుంచి కాటేదాన్ వరకు, మహేశ్వరం నుంచి చేవెళ్ల వరకు విస్తరించిన పారిశ్రామిక ప్రాంతాల్లో వేలాది పరిశ్రమలు ఉన్నాయని, వాటిలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వీరితో పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పనిచేసే ఉద్యోగులు, ఫ్యూచర్ సిటీ నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న కార్మికులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారని వివరించారు. రంగారెడ్డి జిల్లాలో కార్మికులకు అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో అనారోగ్యానికి గురైనప్పుడు సనత్‌నగర్, నాచారం ప్రాంతాల్లోని ఈఎస్ఐ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోందని పర్వతాలు పేర్కొన్నారు. చికిత్స కోసం దూరప్రాంతాలకు వెళ్లడం వల్ల ప్రయాణ సమయంతో పాటు ఒక రోజు వేతనాన్ని కూడా కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న రంగారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఇక్కడి కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు మల్టీ సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ ఆసుపత్రి లేకపోవడం బాధాకరమని అన్నారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే ఆసుపత్రిని మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కోసం గతంలో అనేకసార్లు జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం విచారకరమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ అన్నారు. కార్మికుల శ్రమతో ఉత్పత్తి, పారిశ్రామిక కార్యకలాపాల ద్వారా ప్రభుత్వాలకు భారీ ఆదాయం సమకూరుతున్నప్పటికీ, వారి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రిని మంజూరు చేయకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాకు మల్టీ సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరయ్యే వరకు కార్మికుల తరఫున ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుందని పానుగంటి పర్వతాలు స్పష్టం చేశారు. ఇతర కార్మిక సంఘాలను కలుపుకుని భవిష్యత్తులో విస్తృత ఉద్యమం చేపడతామని తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని దత్తు నాయక్ హెచ్చరించారు.

కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఏమైంది?

ముదిరాజ్‌లను రాజకీయంగా వాడుకోవడమేనా?

మాటలు కాదు.. చేతల్లో చూపించాలి.. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

నీరుడు శేఖర్ ముదిరాజ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): కామారెడ్డి డిక్లరేషన్‌లో ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కిసృత్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నీరుడు శేఖర్ ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌ల సంక్షేమంపై ప్రకటనలు చేయడం కాకుండా, ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పండగ సాయన్న 174వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముదిరాజ్ సామాజిక వర్గ సంక్షేమంపై మాట్లాడటాన్ని స్వాగతిస్తున్నామని, అయితే మాటలతోనే ఆ వర్గానికి న్యాయం జరగదని శేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మారుస్తామన్న హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరారు. ముదిరాజ్‌ల సంక్షేమంపై ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే హామీల అమలుకు కార్యాచరణ ప్రకటించాలని సూచించారు. రాష్ట్ర జనాభాలో ముదిరాజ్‌ల వాటా సుమారు 7.4 శాతమని పేర్కొన్న శేఖర్ ముదిరాజ్, ఇంతటి జనాభా ఉన్న సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి ఎంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారు? ఎన్ని కార్పొరేషన్ చైర్మన్ పదవులు కేటాయించారు? అనే అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక మంత్రి పదవి ఇవ్వడంతోనే ముదిరాజ్‌లకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగినట్లు కాదని వ్యాఖ్యానించారు. బీసీ వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బీసీలకు కేటాయించాలని కోరారు. జనాభా ప్రాతిపదికన సామాజిక న్యాయం, రాజకీయ అవకాశాలు కల్పించాలని అన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గ ఆరాధ్యుడు పండగ సాయన్న విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని కూడా ప్రభుత్వం అమలు చేయాలని శేఖర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. జయంతి కార్యక్రమాల్లో నివాళులు అర్పించడం, సంక్షేమంపై ప్రసంగాలు చేయడంతోపాటు విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ముదిరాజ్‌ల ఓట్లను రాజకీయ అవసరాల కోసం వినియోగించుకోవడం కాకుండా, వారి హక్కులు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి సామాజిక న్యాయం, తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే వరకు వారి హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని నీరుడు శేఖర్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

రాళ్లగూడ రోడ్డు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలి





గండిపేట(క్రైమ్ మిర్రర్): శంషాబాద్ పరిధిలోని జీహెచ్ఎంసీ కొత్వాల్‌గూడ 119వ డివిజన్‌లో రాళ్లగూడ రోడ్డు, రహదారి పక్కన పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యపై బీఆర్ఎస్ పార్టీ చేసిన ఫిర్యాదుకు అధికారులు స్పందించారు. సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రాళ్లగూడ రోడ్డు దుస్థితి, రహదారి పక్కన డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతున్న సమస్యపై అక్టోబర్ 22న బీఆర్ఎస్ పార్టీ తరఫున హెచ్‌జీసీఎల్ (హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్), హెచ్ఎండీఏ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యల కారణంగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫిర్యాదుపై స్పందించిన హెచ్‌జీసీఎల్, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారులు అక్టోబర్ 23న ఉదయం క్షేత్రస్థాయికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. రోడ్డు పరిస్థితి, డ్రైనేజీ సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం సమస్య పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులు ఇచ్చిన హామీ మేరకు పనులు త్వరగా ప్రారంభించి, రోడ్డు సమస్యతో పాటు డ్రైనేజీ ఇబ్బందులను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. పనులు ప్రారంభమై పూర్తయ్యే వరకు అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు విజ్ఞప్తి చేశాయి.



బాల కార్మికులు, బాల్యవివాహాలు లేని గ్రామంగా దొంతాన్‌పల్లి

గ్రామంలో సాధించిన మార్పులపై మధ్యప్రదేశ్ ఎం.వి. ఫౌండేషన్ బృందం ఆరా



క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి: రంగారెడ్డి జిల్లా దొంతాన్‌పల్లి గ్రామపంచాయతీని మధ్యప్రదేశ్‌కు చెందిన ఎం.వి. ఫౌండేషన్ బృందం సందర్శించింది. గ్రామంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, పాఠశాలల నుంచి విద్యార్థుల మధ్యలోనే చదువు మానివేతను అరికట్టేందుకు చేపట్టిన చర్యలను బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. దొంతాన్‌పల్లి గ్రామాన్ని బాల కార్మికులు లేని గ్రామంగా తీర్చిదిద్దడంతో పాటు, బాల్యవివాహాలు మరియు విద్యార్థుల డ్రాప్‌అవుట్స్ లేకుండా ఎలా సాధించగలిగారనే అంశాలపై గ్రామ సర్పంచ్ అబ్దుల్ అజిత్, ఉప సర్పంచ్ బాలకృష్ణ, వార్డు సభ్యులు, న్యాయవాది, తల్లులు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో బృందం చర్చించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అబ్దుల్ అజిత్, ఉప సర్పంచ్ బాలకృష్ణ, న్యాయవాది అశోక్, స్వయం సహాయక సంఘాల సభ్యురాలు స్వప్న, కేవీఎస్ గ్రూపు సభ్యులు అలవేలు, అలేఖ్య, కృప, గ్రామ కార్యదర్శి రమేష్‌లతో మాట్లాడి గ్రామంలో అమలు చేస్తున్న విధానాలు, తీసుకుంటున్న చర్యల గురించి వివరాలు సేకరించారు. అనంతరం మహారాజ్‌పేట పాఠశాలను సందర్శించిన బృందం సభ్యులు విద్యార్థులతో పాటు బాలల లింగ సమానత్వ కమిటీ సభ్యులతో మాట్లాడారు. బాలల హక్కులు, విద్య ప్రాధాన్యత, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నివారణ వంటి అంశాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బందితో చర్చించారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను తెలుసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎం.వి. ఫౌండేషన్ ప్రతినిధులు నాగమణి, టి. మంగ, ఎం. మంగ తదితరులు పాల్గొన్నారు.





కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన పోరెడ్డి ధర్మారెడ్డి

గండిపేట(క్రైమ్ మిర్రర్): దసరా పండుగను పురస్కరించుకుని రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల ఇన్‌చార్జి పోరెడ్డి ధర్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని పలు అంశాలపై కేటీఆర్‌తో చర్చించారు. అనంతరం మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా నాయకులను కలవడం, నియోజకవర్గ పరిధిలోని అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల యాదన్న, లక్ష్మీరాజ్, సరికొండ దుర్గేష్, రవీందర్ యాదవ్, అకిరా నందన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోండి

నవంబర్ 6లోపు దరఖాస్తు చేసుకోవాలి

కాటేదాన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్



గండిపేట(క్రైమ్ మిర్రర్): తెలంగాణ శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులకు ఆయన ఈ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి డివిజన్‌లోని పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. "మీ ఓటు మీ హక్కు.. ప్రజాస్వామ్యంలో మీ భాగస్వామ్యం" అని పేర్కొంటూ, చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పట్టభద్రుల ఓటరుగా నమోదు కావాలనుకునే వారు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, సూచించిన అర్హత తేదీ నవంబర్ 1, 2023 నాటికి డిగ్రీ పొంది ఉండాలని వెంకటేష్ తెలిపారు. ఇందుకోసం అధికారిక దరఖాస్తు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు సమయంలో ఓటరు గుర్తింపు కార్డు , ఆధార్ కార్డు, డిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, మొబైల్ నంబర్ వంటి వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు 2026 నవంబర్ 6 చివరి తేదీగా పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్దేశిత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్. వెంకటేష్ కోరారు.

ఘనంగా రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు

వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు, కేక్ పంపిణీ

మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్: పాన్ ఇండియా స్టార్, రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలను మిర్యాలగూడలో అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌక్ సమీపంలో వేడుకలు జరుపుకున్న అభిమానులు, అవంతిపురం గ్రామంలోని గురు సాయి వెల్ఫేర్ వృద్ధాశ్రమంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు, కేక్ పంపిణీ చేశారు. ప్రభాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఫ్యాన్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు కూరపాటి వరుణ్‌తో పాటు కలకొండ శివ, జానీ, వినోద్, అభిరామ్, పర్వేజ్, అఖిల్, సూర్య, శ్రీధర్, నాగరాజు, అజ్జు, సాయి, విజయ్, సైదులు, శ్రీకాంత్ రెడ్డి, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 | శుక్రవారం | 23-10-2026

ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజాదరణను చూసి ఓర్వలేకనే అలజడులు

అభివృద్ధిని తట్టుకోలేక కుట్రలకు పాల్పడుతున్నారు: మేయర్ ధరణి మధుకర్

ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ కిడ్నాప్‌పై పోలీసులకు ఫిర్యాదు





మంచిర్యాల అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్) : మంచిర్యాల నియోజకవర్గంలో శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు తీవ్ర అలజడులు సృష్టిస్తున్నారని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్, ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, జెండా వెంకటాపూర్ సింగిల్ విండో చైర్మన్ చల్లా నాగభూషణం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. లక్షెట్టిపేట్ పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ, సింగిల్ విండో చైర్మన్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ప్రజాబలం ముందు 'గంజాయి బలం' నిలవదు: మేయర్ ధరణి మధుకర్

ఈ సందర్భంగా మేయర్ ధరణి మధుకర్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో అనవసర వర్గాలను సృష్టిస్తూ, ప్రజాప్రతినిధులు, నాయకులపై దాడులు చేయడం సమంజసం కాదన్నారు. గంజాయి చెట్టు నీడన చేరి, తామే కాంగ్రెస్ నాయకులమని చెప్పుకుంటూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాబలం ముందు ఇలాంటి గంజాయి బలం ఏమాత్రం నిలవదని హెచ్చరించారు. ప్రజా నాయకుడు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావును కాంగ్రెస్ కార్యకర్తలను ను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని, మరోసారి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని ఘాటుగా హెచ్చరించారు. ఆర్‌టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్‌ను కిడ్నాప్ చేసిన నిందితులను తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ బలోపేతానికి పీఎస్ఆర్ కృషి అపారమైనది: గడ్డం త్రిమూర్తి

ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి మాట్లాడుతూ... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి ఎమ్మెల్యే పీఎస్ఆర్ కృషి ఎంతో ఉందన్నారు. పార్టీ నాయకులను కిడ్నాప్ చేసి ఏదో సాధించామని గొప్పలు చెప్పుకోవడం సరికాదని, పీఎస్ఆర్ సైనికుల ముందు ఇలాంటి పిచ్చి వేషాలు సాగవని స్పష్టం చేశారు.

ప్రజాక్షేత్రంలో ప్రజలంతా పీఎస్ఆర్ వెంటే: చల్లా నాగభూషణం

జెండా వెంకటాపూర్ సింగిల్ విండో చైర్మన్ చల్లా నాగభూషణం మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఎన్ని వర్గాలు ఏర్పడినా మంచిర్యాల ప్రజలు మాత్రం ఎల్లప్పుడూ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు వెంటే ఉంటారన్నారు. ఇప్పుడు గంజాయి వర్గానికి వెళ్లిన కొందరు వ్యక్తులకు గతంలో రాజకీయ భిక్ష పెట్టిందే పీఎస్ఆర్ అని గుర్తుచేశారు. మరొకసారి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

మద్యం తాగించి కిడ్నాప్ చేశారు... కట్టె కాలే వరకు పీఎస్ఆర్ వెంటే: అంకతి శ్రీనివాస్

బాధితుడు, ఆర్‌టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ మాట్లాడుతూ... "స్నేహం పేరుతో కొందరు వ్యక్తులు దసరా పండుగ వేళ నాకు మద్యం తాగించి కిడ్నాప్ చేశారు. నన్ను మొదట ఇందారం వరకు ఒక కారులో తీసుకెళ్లి, అక్కడ నుండి మాజీ నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సూరిమిల్ల వేణు, మాజీ కౌన్సిలర్ వేములపల్లి సంజీవ్, శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన సతీశ్వర్ రెడ్డిలు వేరే కారులో హైదరాబాద్ వైపు తీసుకెళ్తుండగా... హైదరాబాద్ శివారులో చాకచక్యంగా తప్పించుకున్నాను. వెంటనే ఎమ్మెల్యే పీఎస్ఆర్‌కు సమాచారం అందించడంతో ఆయన నన్ను రక్షించారు" అని వివరించారు. తాను ఎలాంటి ప్రలోభాలకు లొంగే వ్యక్తిని కానని, తన ఊపిరి ఉన్నంత వరకు, కట్టే కాలే వరకు ఎమ్మెల్యే పీఎస్ఆర్ వెంటే ఉంటానని స్పష్టం చేశారు. ఐబీ గెస్ట్ హౌస్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు భారీ బైక్ ర్యాలీ: సమావేశం అనంతరం, ఐబీ గెస్ట్ హౌస్ వద్ద నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీగా లక్షెట్టిపేట్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆర్‌టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్‌ను కిడ్నాప్ చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన నిందితులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, మండల అధ్యక్షులు, వార్డు మెంబర్లు, డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ముచ్చర్ల లొ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 23: గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించింది. ఈ సందర్భంగా ఆ పరిశ్రమ ప్రతినిధులకు గ్రామ సర్పంచ్ యాదగిరి, గ్రామ పాలకవర్గం, గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి పరిశ్రమ అందించిన ఆర్థిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. డ్రైనేజీ నిర్మాణంతో పారిశుద్ధ్య సమస్యలు తగ్గి, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన పరిశ్రమకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మచుకూరి మల్లమ్మ, తాల్క సుధాకర్, గ్రామ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అనాథ శవానికి "అంత్యక్రియలు" చేసిన ఎండిఆర్ ఫౌండేషన్

మరోమారు మానవత్వాన్ని చాటిన ఎండీఆర్ ఫౌండేషన్

కన్నవారు లేకపోయినా.. కడసారి వీడ్కోలు

మేమున్నామంటూ ముందుకొచ్చిన సేవా హృదయాలు

బీహెచ్ఈఎల్ ఎక్స్ రోడ్డు వద్ద గుర్తుతెలియని మృతదేహానికి అంత్యక్రియలు



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 23: కన్నవారు ఎవరో తెలియదు.. బంధువులు ఉన్నారో లేదో తెలియదు.. ఆప్తులెవరూ లేని ఓ అనాథ మృతదేహానికి గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించి ఎండీఆర్ ఫౌండేషన్ మానవత్వాన్ని చాటుకుంది. బీహెచ్ఈఎల్ ఎక్స్ రోడ్డు సమీపంలో లభించిన గుర్తుతెలియని మృతదేహానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ఎండీఆర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకులు మాద్రి పృథ్వీరాజ్ అందజేశారు. జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ఆ వ్యక్తి చివరి ప్రయాణంలోనూ తోడుగా నిలిచే వారు లేకపోయినా.. కనీసం ఆఖరి వీడ్కోలు గౌరవప్రదంగా ఉండాలనే మానవతా దృక్పథంతో ఫౌండేషన్ సభ్యులు ముందుకొచ్చారు. పేరు తెలియని మనిషికైనా గౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించడం ద్వారా మనిషికి మనిషే అండగా నిలవాలనే గొప్ప సందేశాన్ని అందించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, నిరుపేదలకు సహాయం చేయడం, అనాథ మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలను ఎండీఆర్ ఫౌండేషన్ కొనసాగిస్తోంది. రక్తసంబంధాలు లేకపోయినా మానవత్వంతో ఒక మనిషి చివరి ప్రయాణానికి తోడుగా నిలవడం సమాజానికి స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడుతున్నారు. మనిషి జీవితం ఎలా ముగిసినా.. చివరి వీడ్కోలు మాత్రం గౌరవంగా ఉండాలి. ఆ గౌరవాన్ని అందించడమే నిజమైన మానవత్వం.



బీరంగూడలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.. 10 మంది పట్టివేత

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

రామచంద్రపురం ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్ రెడ్డి





అమీన్పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 23: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌరస్తా వద్ద ఆర్‌సీపురం ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10 మందిని గుర్తించినట్లు ఆయన తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని సీఐ హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని సీఐ విద్యాసాగర్ రెడ్డి తెలిపారు.

ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎంఈఓ విజయ్ కుమార్

ఘనంగా స్వాగతరించిన గౌడ సంఘం నాయకుడు

పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ క్రైమ్ మిర్రర్ న్యూస్అక్టోబర్ 23.



కమాన్ పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామంలో గల గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మను కమాన్ పూర్ ఎంఈఓ విజయ్ కుమార్ గౌడ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కమాన్ పూర్ మండలానికి చెందిన ఎంఈఓ విజయ్ కుమార్ గౌడ్ పెంచికల్ పేట్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు బైరీ అంజయ్య గౌడ్, నాయకులు పల్లె నారాయణ తదితరులు ఎంఈఓ విజయ్ కుమార్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పడాల సుధాకర్ గౌడ్, తాళ్ల నరేందర్ మరియు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

డిండి ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుంచి నీరు

ప్రభుత్వ నిర్ణయంపై హర్షం.. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

కాంగ్రెస్ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్



మర్రిగూడ (క్రైమ్ మిర్రర్): డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులోని ఏదుల రిజర్వాయర్ నుంచి, నీటిని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో, గతంలో కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఏదుల రిజర్వాయర్ నుంచి, రోజుకు 0.5 టీఎంసీల చొప్పున 60 రోజుల పాటు, మొత్తం 30 టీఎంసీల నీటిని డిండి ప్రాజెక్టుకు అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయించడం హర్షణీయమన్నారు. పంప్‌హౌస్, టన్నెల్ తదితర పనులను ప్రారంభించాలని ఆదేశించడం, ప్రాజెక్టు పూర్తిపై ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పనులు పూర్తయి నీటి సరఫరా అందుబాటులోకి వస్తే, చర్లగూడెం ప్రాజెక్టు వరకు నీరు చేరడంతో పాటు, జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందే అవకాశం ఉందని ఐలయ్య యాదవ్ తెలిపారు. దీనితో రైతులకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, ఈ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారానికి కూడా, దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల్లో ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు దీర్ఘకాలంగా ఇబ్బందులు పడుతున్నారని, సురక్షితమైన తాగునీటి సరఫరా మెరుగుపడటం ద్వారా వారి ఆరోగ్య సమస్యలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. డిండి ప్రాజెక్టు ఈ ప్రాంత అభివృద్ధికి కీలకమని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు, ఇందుకు కృషి చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌లకు జక్కలి ఐలయ్య యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 24-10-2026
9

ఇంకెన్నాళ్లో పారిశ్రామిక ప్రమాదాలు..
సరాక పరిశ్రమ పై ఎమ్మెల్యే ఆగ్రహం

సిగాచి ఘటన మరువకముందే సరాక పరిశ్రమలో గ్యాస్ లీకేజీతో ఇద్దరు కార్మికుల మృతి

మృతుల కుటుంబాలకు రూ.70 లక్షల పరిహారం

అంత్యక్రియలకు రూ.1 లక్ష ఆర్థిక సాయంలి

కార్మికుల భద్రతపై ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అన్న ఎమ్మెల్యే

పరిశ్రమ అనుమతి పత్రాలు అన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలి

అధికారుల తీరు పై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 23: సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదం తాలూకు విషాదం మరువకముందే గడ్డపోతారం పారిశ్రామికవాడలోని సరాక పరిశ్రమలో గ్యాస్ లీకేజీ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన పరిశ్రమల యాజమాన్యాలు, పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు కార్మికుల కుటుంబాలకు పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి ఒక్కో కుటుంబానికి రూ.70 లక్షల పరిహారం అందించేందుకు నిర్ణయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల కోసం ఒక్కో కుటుంబానికి రూ.1 లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు.పటాన్‌చెరు ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధిలో కీలక కేంద్రంగా ఎదుగుతున్నప్పటికీ, పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు. పరిశ్రమల అభివృద్ధి అంటే ఉత్పత్తి, లాభాల పెరుగుదల మాత్రమే కాదని, అక్కడ పనిచేసే ప్రతి కార్మికుడి ప్రాణానికి భరోసా కల్పించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు అమలవుతున్నాయా? గ్యాస్ లీకేజీలను గుర్తించే వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయా? అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే ఏర్పాట్లు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.సరాక పరిశ్రమలో గ్యాస్ లీకేజీకి దారితీసిన కారణాలను గుర్తించి, సమగ్ర విచారణ జరపాలని ఎమ్మెల్యే కోరారు. భద్రతా లోపాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశ్రామిక ప్రాంతాల్లోని అన్ని పరిశ్రమల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాల అమలును పరిశీలించాలని పేర్కొన్నారు.సిగాచి ఘటన నుంచి తగిన గుణపాఠాలు నేర్చుకుని కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా, వరుస పారిశ్రామిక ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. పరిశ్రమల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి, ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరిశ్రమల యాజమాన్యాలు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని, సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు.



నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

సంగారెడ్డి నుండి భారీగా హాజరు కావాలని జగ్గారెడ్డి పిలుపు

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 23: ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబర్ 1న నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు సంగారెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల ఆధ్వర్యంలో ఈ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏఐసీసీ నాయకత్వం, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులంతా సభలో పాల్గొనాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు.

వేములపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం..!

ఎస్ఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల త్యాగాలపై అవగాహన

పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులపై వివరించిన అధికారులు





క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా వేములపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల త్యాగాలు, సమాజ రక్షణలో పోలీసులు నిర్వహించే విధులు, బాధ్యతల గురించి వివరించారు. పోలీస్ స్టేషన్ పనితీరును ప్రత్యక్షంగా పరిచయం చేస్తూ రిసెప్షన్ విభాగం, స్టేషన్ రైటర్ గది, ఎస్‌హెచ్‌ఓ గది, పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరుపై అవగాహన కల్పించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం, పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు నిర్వహించే విధుల గురించి వివరించారు. అలాగే పోలీస్ విధుల్లో ఉపయోగించే పాపిలాన్ పరికరం, అల్లర్ల నియంత్రణకు వినియోగించే రయట్ గేర్ పరికరాలను పరిచయం చేసి, వాటి ఉపయోగాలను తెలియజేశారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందించే సేవలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది.


రావిర్యాల పెద్ద చెరువు కట్టపై ఉద్రిక్తత - కాషాయ జెండా దిమ్మ అపవిత్రం..!

కాషాయ జెండా దిమ్మపై తెలుపు రంగు పెయింట్ కలకలం...!

పార్టీలకు, కులాలకు అతీతంగా కలిసిమెలిసి ఉంటుంటే మతకలహాలు సృష్టించే కుట్ర..!

సీసీ కెమెరాలు, పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని గ్రామస్తుల డిమాండ్

హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని మాజీ చైర్మన్ మధు మోహన్ ఫైర్





మహేశ్వరం ప్రతినిధి క్రైమ్ మిర్రర్: శంషాబాద్ జీహెచ్ఎంసీ తుక్కుగూడ వార్డు పరిధిలోని రావిర్యాల గ్రామ పెద్ద చెరువు కట్టపై ఉద్రిక్తత నెలకొంది. చెరువు కట్టపై ఉన్న జమ్మి చెట్టు వద్ద దసరా పండుగను పురస్కరించుకొని కాషాయ జెండాను ఎగురవేయడానికి గ్రామస్తులు ఏర్పాటు చేసిన దిమ్మపై కొందరు గుర్తు తెలియని ఆకతాయిలు తెలుపు రంగు పోసి అపవిత్రం చేశారు. దీంతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మధు మోహన్ తీవ్రంగా ఖండించారు.రావిర్యాల పెద్ద చెరువు కట్ట గ్రామానికి ప్రధాన ఆకర్షణ చెరువు కట్ట. ఇక్కడికి నిత్యం యువకులు, వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ఉదయం,సాయంత్రం వేళ కాలక్షేపం కోసం,వ్యాయామం చేయడానికి వస్తుంటారు. అయితే గత కొంతకాలంగా వేరే ప్రాంతాల నుండి కొందరు వ్యక్తులు వచ్చి ఇక్కడ మద్యం సేవించడం, అసభ్యంగా ప్రవర్తించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, దీనివల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మధు మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు.దసరా పండుగ సమయంలో జమ్మి చెట్టు వద్ద కాషాయ జెండా ఏర్పాటు చేయడం హిందువుల సంప్రదాయమని, అలాంటి పవిత్రమైన దిమ్మపై కావాలనే తెలుపు రంగు పోసి మనోభావాలు దెబ్బతీసే ప్రయత్నం చేశారని ఆయన అన్నారు.గ్రామస్తుల డిమాండ్:గ్రామంలో అందరం కులమతాలకు అతీతంగా ప్రేమపూర్వకంగా కలిసిమెలిసి ఉంటున్నామని, ఇలాంటి మతకలహాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. చెరువు కట్టపై వెంటనే సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పోలీస్ పెట్రోలింగ్, నిఘా పెంచాలని, రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ చైర్మన్ మధు మోహన్ కోరారు.

దుర్గమ్మత నిమజ్జనానికి హాజరుకానున్న
జబర్దస్త్ ప్రేమ్ బుల్ టెన్ భాస్కర్



పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ క్రైమ్ మిర్రర్ అక్టోబర్ 23 న్యూస్: కమాన్‌పూర్ సుభాష్‌నగర్‌లో దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల మహా శోభాయాత్ర రేపు శనివారం 24 వ తేదీన వైభవంగా జరగనుంది.ఈ కార్యక్రమానికి జబర్దస్త్ ఫేమ్ బుల్లెట్ భాస్కర్ మరియు వారి టీమ్ విచ్చేసి సందడి చేయనున్నారు. ముఖ్య సమాచారం: అమ్మవారి వస్తువుల వేలంపాట మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమవుతుంది. వేలంపాటలో గెలుపొందిన వారికి బుల్లెట్ భాస్కర్ చేతుల మీదుగా వస్తువులు అందజేయబడతాయి. అనంతరం దుర్గామాత ఆశీస్సులతో లక్కీ డ్రా నిర్వహించబడుతుంది. కావున భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు. ఇట్లు: సుభాష్‌నగర్ దుర్గామాత కమిటీ, కమాన్‌పూర్.

జై దుర్గామాత!

జవహర్ కాలనీలో రోడ్లపై పారుతున్న మురుగు.. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

కొండాపూర్, అక్టోబర్ 23 : పండగ వేళ ప్రజలు మురుగు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. మియాపూర్ సర్కిల్ చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ కాలనీలో మురుగునీరు రోడ్లపై పారుతుం డటంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్లపై మురుగునీరు నిలిచి, దుర్వాసన వెదజల్లుతుండటంతో అటుగా రాకపోకలు సాగించేవారు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెలుగమ్మాయి కోలీవుడ్ ఎంట్రీ.. రిలీజ్‌కు రెడీ



తెలుగింటి ఆడపడుచు పూజిత పొన్నాడ కోలీవుడ్లో తన అదృష్టాన్ని పరిక్షించుకొనుంది. తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ బ్యూటీ 'సిగ్నల్ అట్ 11.30' చిత్రం ద్వారా కథానాయికీగా కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు.ఈ మూవీకి మలర్ వలీ నటేశన్ కథ, దర్శకత్వం బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని అలర్ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సంతోష్ ప్రతాప్ హీరోగా..పూజిత పొన్నాడ, భవ్య త్రికా హిరోయిన్లుగా నటించారు. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ కథా చిత్రం నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 30వ తేదీన తెరపైకి రానుంది. ఈ సందర్భంగా సిగ్నల్ అట్ 11.30 చిత్రం ద్వారా కోలీవుడ్‌కు పరిచయం కావడం గురించి నటి పూజిత పొన్నాడ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన సినీ పయనంలో ఈ చిత్రం ముఖ్యమైన మైలు రాయిగా నిలిచిపోతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. తాను విశాఖపట్నంలో పుట్టినా, పలు ప్రాంతాల్లో పెరిగి చదివినట్లు తెలిపారు. అలా విద్యకు ప్రాధాన్యత నిచ్చే కుటుంబంలో పెరిగిన తాను చెన్నైలో కంప్యూటర్ సైన్స్ చదివిన తాను హైదరాబాద్‌లో సాఫ్ట్వేర్ కంపెనీలో కొంత కాలం ఉద్యోగం చేసినట్లు చెప్పారు. నాట్యం, చిత్రలేఖనంప్ ఆసక్తి కలిగిన తాను షార్ట్ ఫిలిమ్స్ దర్శకుడిని కలిసినప్పుడు ఆయన అనూహ్యంగా షార్ట్ ఫిల్మ్ లో నటిస్తావా? అని అడగడంతో ఓకే చెప్పానన్నారు. అలా మొదలైన తన నట పయనం తాను నటించిన పరిచయం అనే షార్ట్ ఫిల్మ్ లో నటించాలని చెప్పారు. ఆ తరువాత నటించిన యాడ్ ఫిల్మ్ చూసిన దర్శకుడు సుకుమార్ ఆయన దర్శకత్వం వహించిన దర్శకుడు అనే చిత్రంలో నటించే అవకాశం కల్పించాలని చెప్పారు.ఆ తరువాత రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం చిత్రంతో పాలు పలు చిత్రాల్లో ముఖ్య పాత్రలు పోషించినట్లు చెప్పారు. ఇప్పుడు ఈ చిత్రం ద్వారా కథానాయకిగా కోలీవుడ్‌కు పరిచయం అవుతున్నట్లు చెప్పారు. ఈ చిత్రంలో నటించడం మంచి అనుభవంగా నటి పూజిత పొన్నాడ పేర్కొన్నారు. ఈ చిత్రానికి డీ.ఇమాన్ సంగీతాన్ని అందించారు.




పక్కింటి అమ్మాయి

"కామ్రేడ్ కళ్యాణ్' సినిమాలో సితార దేవిగా పక్కింటి అమ్మాయిలాంటి పాత్ర చేశాను. అమాయకత్వం, వినోదాత్మకంగా ఉంటుంది. ఒరిస్సా నుంచి వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. ఆ భాష కారణంగా హీరో, హీరోయిన్ మధ్య వచ్చే వినోదం చాలా గమ్మత్తుగా ఉంటుంది.ఒరిస్సాలో షూటింగ్ చేయడం సరికొత్త అనుభూతినిచ్చింది" అని మహిమా నంబియార్ తెలిపారు. శ్రీ విష్ణు హీరోగా జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహించిన చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. కోన వెంకట్ సమర్పణలో స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్పీపై వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 9న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మహిమా నంబియార్ విలేకరులతో మాట్లాడుతూ--"నేను నటించిన మలయాళ, తమిళ సినిమాలు చూసిన జానకిరామ్‌గారు నాకు కాల్ చేసి 'కామ్రేడ్ కళ్యాణ్' కథ చెప్పారు. శ్రీవిష్ణుతో నేను 'సామజవరగమన' సినిమా చేయాల్సింది. కానీ, కుదరలేదు. ఇప్పుడు ఈ సినిమాలో ఆయనతో నటించడం సంతోషంగా ఉంది. నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమా నిర్మించారు. ప్రస్తుతం మలయాళ, తమిళ్‌లో సినిమాలు చేస్తున్నాను. తెలుగులో కథలు వింటున్నాను" అని చెప్పారు.

'రామాయణం'లో జటాయువుగా అనుపమ్ ఖేర్!

నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రామాయణం' నుండి ఒక కీలకమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో ధైర్యానికి, ధర్మానికి ప్రతీక అయిన 'జటాయువు' పాత్రకు ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్ తన గాత్రాన్ని (వాయిస్ ఓవర్) అందిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు చిత్ర బృందం జటాయువు పాత్రకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. రావణాసురుడు సీతాదేవిని అపహరించుకుపోతున్న సమయంలో, ఆమెను రక్షించడానికి జటాయువు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడిన చారిత్రక ఘట్టం రామాయణంలో అత్యంత భావోద్వేగమైనది. ఈ శక్తివంతమైన పాత్రకు అనుపమ్ ఖేర్ వాయిస్ ఓవర్ సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇదిలా ఉండగా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 5, 2026 న థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యశ్ రావణాసురుడిగా మరియు సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రలలో నటిస్తున్నారు. సినిమాపై అంచనాలు భారీగా ఉండగా, దీనికి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ అక్టోబర్ 20వ తేదీన దసరా పండుగ సందర్భంగా ప్రారంభం కానున్నాయి.




నాన్న బయోపిక్ భగవద్గీతలా ఉంటుంది

భారతీయ సినీ చరిత్రలో రజనీకాంత్‌కు ప్రత్యేకస్థానముంది. సాధారణ బస్సు కండక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన ఈయన.. నటుడి కావాలనే కలని నెరవేర్చుకోవడానికి ఆర్థిక సమస్యలు, అవమానాలు లాంటి ఎన్నో ఆటంకాలు ఎదురీదారు. చివరికి నటుడిగా అపూర్వ రాగంగళ్ చిత్రంతో వెండితెరపై మెరిశారు. తర్వాత శివాజీ గైక్వాడ్ నుంచి రజనీకాంత్‌గా రూపాంతరం చెందారు. తొలి చిత్రంతోనే కె.బాలచందర్ అనే దర్శక దార్శనికుడి చేతిలో పడి ప్రతినాయకుడిగా గుర్తింపు పొందారు. తర్వాత భైరవి చిత్రంతో కథానాయకుడిగా అవతారమెత్తి అభిమానుల మనసుల్లో చోటు సంపాదించుకున్నారు. కాలక్రమంలో రజనీకాంత్ అనే పేరు ఇండియన్ సినిమాలో ఒక బ్రాండ్‌గా మారింది. ఈయన నటుడిగా అర్ధ శతాబ్దం దాటిన ఎవర్ గ్రీన్ సూపర్‌స్టార్.. ఇప్పుడు తన జీవిత చరిత్రని రాసుకుంటున్నారు. దీని గురించి ఆయన వారసులు, దర్శక, నిర్మాత ఐశ్వర్య రజనీకాంత్ మాట్లాడుతూ.. నాన్న బయోపిక్ సూపర్‌గా వస్తోందని, ఒక భగవద్గీత, మహాభారతం తరహాలో ఉంటుందని చెప్పుకొచ్చింది. రజనీకాంత్ బయోపిక్‌ని ముందుగా పుస్తకంగా విడుదల చేసి, తర్వాత వెబ్ సిరీస్‌లా తీస్తామని ఐశ్వర్య చెప్పింది. సినిమాగా తీసే ఆలోచన ఉందనే అభిప్రాయాన్ని సౌందర్య రజినీకాంత్ వ్యక్తం చేసింది. మరి ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తుందో చూడాలి?



'చాలా స్క్రిప్ట్‌లు విన్నా.. అలాంటి పాత్ర కోసమే వెయిటింగ్'

ఎసీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. చివరిసారిగా డకాయిట్‌లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ప్రస్తుతం ఎలాంటి ప్రాజెక్ట్ చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే తన సినిమాలకు సంబంధించి మాట్లాడింది. గత తొమ్మిది నెలలుగా ఏ ప్రాజెక్ట్‌కు తాను సంతకం చేయలేదని తెలిపింది. మీనింగ్‌ఫుల్ పాత్ర కోసం తాను ఎదురు చూస్తున్నానని పేర్కొంది. అయితే తనకు ఆఫర్లకు కొదవలేదని కూడా స్పష్టం చేసింది. తాజా ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. "నేను దాదాపు గత తొమ్మిది నెలలుగా ఏ సినిమాకు సంతకం చేయలేదు. నాకు ఒక అర్థవంతమైన పాత్ర వస్తుందని ఎదురుచూస్తున్నా. ఏ ప్రకటన జరగాల్సి ఉన్నా అది నా సోషల్ మీడియా ద్వారానే జరుగుతుంది. అప్పుడే దాని గురించి మాట్లాడటానికి నేను ఇష్టపడతా" అని అన్నారు. తనకు చాలా స్క్రిప్ట్‌లు వస్తున్నాయని.. కానీ వాటిలో చాలా వరకు సృజనాత్మకంగా తనను ఆకట్టుకోలేకపోయాయని మృణాల్ తెలిపింది. నాకు ఆఫర్లు వస్తున్నాయి కానీ.. కథలు తనకు నచ్చడం లేదని వెల్లడించింది. అందుకే నేను కొంత విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్ననట్లు పేర్కొంది. ఎందుకంటే నేను ప్రతిరోజూ సెట్‌లో ఎందుకు ఉంటున్నానో అని ప్రశ్నించుకోవాలనుకోవడం లేదని కామెంట్స్ చేసింది. కాగా.. గతేడాది అత్యంత బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఈ ఏడాదిలో ఎలాంటి కొత్త ప్రాజెక్ట్ ?అనౌన్స్ చేయకపోవడం టాలీవుడ్ చర్చనీయాంశంగా మారింది.



సినిమా అవకాశం కోసం అసభ్యకరమైన షరతు..

చేదు అనుభవాన్ని బయటపెట్టిన నీతి టేలర్!



సినీ పరిశ్రమలో గ్లామర్, పేరు ప్రఖ్యాతులు ఎంతగా కనిపిస్తాయో.. వాటి వెనుక కొందరు ఎదుర్కొనే చేదు అనుభవాలు కూడా అంతే తీవ్రంగా ఉంటాయి. ముఖ్యంగా కొత్తగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టే నటీనటులకు అవకాశాల పేరుతో అనుచిత ప్రతిపాదనలు ఎదురవుతున్నాయనే ఆరోపణలు తరచూ తెరపైకి వస్తుంటాయి. గతంలో 'మీటూ' ఉద్యమం ద్వారా పలువురు తమ అనుభవాలను వెల్లడించగా.. తాజాగా నటి నీతి టేలర్ తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన ఓ చేదు సంఘటనను గుర్తుచేసుకున్నారు. దక్షిణాది చిత్ర పరిశ్రమలో రెండో సినిమా అవకాశం కోసం తనను ఓ దర్శకుడు అసభ్యకరమైన షరతు విధించాడని ఆమె వెల్లడించినట్లు కథనాలు పేర్కొంటున్నాయి. టెలివిజన్ రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నీతి టేలర్.. దక్షిణాది చిత్రాల్లోనూ నటించారు. అయితే, సౌత్ ఇండస్ట్రీలో తనకు ఎదురైన అనుభవం గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆమె కీలక విషయాలు వెల్లడించారు. దక్షిణాది చిత్ర పరిశ్రమలో తాను కేవలం రెండు సినిమాల్లో మాత్రమే భాగమయ్యానని ఆమె తెలిపింది. తన మొదటి సినిమా పూర్తయిన తర్వాత మరో ప్రాజెక్ట్ కోసం ఓ దర్శకుడు తనను సంప్రదించాడని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, రెండో సినిమాలో అవకాశం ఇవ్వాలంటే తనతో శారీరక సంబంధం పెట్టుకోవాలంటూ ఆ దర్శకుడు అసభ్యకరమైన ప్రతిపాదన చేసినట్లు నీతి టేలర్ వెల్లడించారు. సినిమాల్లో అవకాశాలు కల్పించాల్సిన వ్యక్తి నుంచి ఇలాంటి మాటలు ఎదురవడంతో తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఆమె చెప్పినట్లు కథనం పేర్కొంది. తన ప్రతిభ ఆధారంగా అవకాశాలు వస్తాయని ఆశించిన సమయంలో ఇలాంటి పరిస్థితి ఎదురవడం బాధ కలిగించిందని ఆమె వివరించింది. ఇక ఆ సమయంలో తనకు ఎదురైన అనుభవం కారణంగా కొంతసేపు ఏం చేయాలో అర్థం కాలేదని నీతి టేలర్ చెప్పినట్లు సమాచారం. గతంలోనూ ఆ దర్శకుడి ప్రవర్తన గురించి కొన్ని విషయాలు గమనించినప్పటికీ, తన విషయంలోనూ ఇలాంటి ప్రతిపాదన చేస్తాడని ఊహించలేదని పేర్కొంది. అయితే, ఆ వ్యక్తితో వాదనకు దిగకుండా అతడి ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేసినట్లు నీతి టేలర్ తెలిపింది. జరిగిన విషయాన్ని తన తల్లికి చెప్పుకుని కన్నీళ్లు పెట్టుకున్నానని ఆమె గుర్తుచేసుకుంది. ఆ సమయంలో తన తల్లి నుంచి లభించిన మద్దతు తనకు ఊరటనిచ్చిందని తెలుస్తోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.